సంపుటి : 6-7
సంచిక : 12-1
మార్చి/ఏప్రిల్ : 2007

# రచన

ఇంటింటిపత్రిక

పేజీలు : 200
వెల : రూ. 40/-

ముఖచిత్రం : **అయ్యయ్యో.....** ఛాయాచిత్రకారుడు : **కె. భాస్కరరావు (విశాఖ)**



చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్:(ఆ):27071500 (ఇ): 27077599

*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com www.rachana.net*



**సంపాదకీయం..... 5**

## కథలు

అన్నమ్మ నాయురాలు - కాళీపట్నం రామారావు 14
దేవుడికి నాలుగు చేతులు -కాసుఖేల నరసింహారావు 41
కథాప్రహేళిక కథ :: దహనం 63
- ఇంద్రగంటి శ్రీకాంతశర్మ
అమృతాన్ని సాధించు - వారణాసి నాగలక్ష్మి 69
ప్రతిబింబాలు - నండూరి శ్రీనివాస్ 77
తాబేలు అడుగు జాడల్లో - వాసంతి 81
సుందర స్వప్నం - ఇంద్రగంటి జానకీబాల 85
ఎక్కడి నుంచి.... - నిర్మలాదిత్య 104
భయం - చెరుకూరి రమాదేవి 110
టోపీ - రంగ పంచాంగం 114
పి.పి. అమ్మ - లలిత జొన్నాళ్ 119
జ్ఞానోదయం - ప్రసాద్ కొమ్మరాజు 125
మనసులో తడి - కోడూరి దుర్గా నాగరాజు 150
రాయంచ - సురేంద్ర కె. దారా 157
స్నో స్టార్మ్ - డా॥ వేద 162
కథాపీఠం కథ :: ఏది పుణ్యం! - జి.యస్. లక్ష్మి 175
కథాపీఠం కథ :: చివరకు మిగిలేది 183
- డా॥ తంగిరాల మీరా సుబ్రహ్మణ్యం

## ప్రత్యేక రచన

విశ్వకవి వేమన
- దూర్వాసుల వేంకట సుబ్బారావు 168

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ 10
నిర్వహణ : సత్యం మందపాటి
సాహితీ వైద్యం - వసుంధర 53
రచనా సమీక్ష - పి.వి.ఆర్ 187

## సీరియల్ రచనలు

గ్లేషియర్ - డా॥ మంధా భానుమతి 24
ఆ తోటలో ఆరాధనాలయం - వసుంధర 88
కలలు కాజేయకు... - శ్రీఉదయిని 130
అమెరికామెడీ కబుర్లు - వంగూరి చిట్టెన్ రాజు 195

## అక్కడక్కడక్కడా

'భగవాన్' పేజీ కార్టూన్లు - నాలుగు కార్టూన్లు


గమనిక :

అనివార్యకారణాల వల్ల మార్చి సంచిక ప్రచురించలేకపోయాము.
అందుకే ఈ సంచిక ఇలా ప్రత్యేక సంచికగా వెలువరిస్తున్నాము. - సం॥

**సలహాదార్లు**
కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**
పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 27612041
***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి
***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

**కొ**సరాజుగారి 'అయ్యయ్యో జేబుల డబ్బులు పోయెనే....' పాట చివరికి 'అనుభవమ్ము మిగలవచ్చు' అని ముగుస్తుంది. తెలుగువారి నోట్లో ఈ పాట ఈనాటికీ నానుతూ ఉంది. మొన్నీ మధ్యనే దీనికి పారడీ కట్టి పాడుకున్నారు – తెలుగు క్రీడాభిమానులు. మిగతా భాషల భారతీయులందరూ కూడా ఇదే భావంతో పాడుకుని ఉంటారనడంలో సందేహం లేదు.

తిరుగులేని బ్యాటింగ్ లైనప్ టీమిండియాకి ఉందని ఇంటాబయటా ఊదరగొట్టేయడంతో 'లైన్' ముదిరి తాటి చెట్టంత లావైపోయి కదలలేక తాటిమొద్దయిపోయింది. ఎందుకయిపోయింది అని శాస్త్రీయ విశ్లేషణలు – అంకిత భావం లోపించింది, యాడ్‌ల మీదున్న దృష్టి మీదకు వచ్చే బంతి మీద లేదు.... కర్ణుడి చావుకి శతకోటి కారణాలు కదా!

టీమ్ కూర్పులో ఎప్పుడూ అగ్రస్థానం బ్యాట్స్‌మెన్‌లకే – అదీ వారి వారి గత కాలపు విజయాల ఆధారం చేసుకుని. భారీ బ్యాటింగ్ లైనప్ ఉన్నప్పుడు ఐదుగురు బౌలర్లకు స్థానం ఎందుకల్పించరన్నది శేషప్రశ్నే! ఈ రెండు భాగాల కన్నా ముఖ్యమైనది ఫీల్డింగ్ ఎఫిషియన్సీ. అది మన వారిలో అంతంతమాత్రమే! దాన్ని గురించి సీరియస్‌గా ఆలోచించి బలోపేతం చేయాలన్న దృక్పథం మన టీమ్ కంపోజర్స్‌కి లేదు. ఉంటే మహమ్మద్ కైఫ్ లాంటి అద్భుత ఫీల్డర్‌ను విస్మరిస్తారా? అతను బ్యాటింగ్‌లో ఎప్పుడన్నా ఫెయిల్ అయినా ఫీల్డింగ్‌లో ఎప్పుడూ ప్రపంచస్థాయి ఫీల్డరే! కనీసం ఇరవై పరుగులు ఆదా చేస్తాడు. వికెట్ల మధ్య పరుగు తీయడంలోనూ సవ్యసాచే! అలాగే సురేష్ రైనా, ఆకాష్ చోప్రా లాంటివారు. పీయూష్ చోప్రా చిన్నవాడే అయినా చిచ్చర పిడుగు. సచిన్ పదహారేళ్ళకే అరంగేట్రం చేసినప్పుడు, ఇతనికి వయసు ఆటంకమయిందా?

టీమిండియా ముఖాలు వేళ్ళాడేసున్నప్పుడు కొందరు క్రీడాభిమానులు సంధించిన జోకులు జోకులు కావు – బాకులు! స్పర్శజ్ఞానం ఉన్న వారికైతే ఒడలు చురుక్కుమంటుంది. అయినా యాడ్‌ల ద్వారా లక్షలు, కోట్లు వస్తుంటే ఇలాంటి బాకులు ఎన్నయినా వదలనీ – పర్లేదు అనే నిర్లిప్తత ఆటగాళ్ళలో ఉన్నంతకాలం టీమిండియా ఏదో రోజున బెర్ముడా చేతిలో కూడా కంగుతినడం ఖాయం!

అనుభవం మిగిలితే సరిపోదు. దాన్నించి పాఠాలు – గుణపాఠాలు నేర్చుకున్న రోజునే టీమిండియాకీ, దాని నిర్మాణకర్తలకీ మంచి రోజులు వస్తాయి. చూద్దాం!

172-173

ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

# ఉత్తర రచన



ఇక్షు సముద్రం లాంటి పోతన భాగవతం ప్రకృతిని చూసి పులకరించినపుడు వెన్నెల్లో గోదారిలా మనసుల మల్లెల మాలలూచే కృష్ణశాస్త్రి పాట, తల్లో పూవుల సేరు, మెళ్ళో పూసల పేరుతో అందాల భరిణ నండూరి ఎంకి, చుట్ట కాలుస్తూ... 'నాతో మాట్లాడడమే ఓ ఎడ్యుకేషన్' అనే గిరీశం...

'సీగాన పెసూనాంబా నీ పేరేంటి' అని అమాయకత్వంతో రమణీయంగా అడిగిన బుడుగు మాటకి బాపు బొమ్మ, ఇలా ఎన్నోఎన్నెన్నో అందాల్ని ఆహ్లాదంగా అందించే 'రచన' ఇంటింటి పత్రిక, తెలుగువారి అ....దృ....ష్టం!

– చెళ్ళపిళ్ళ మూర్తి (బొబ్బిలి)

ఫిబ్రవరి 2007 కథాపీఠంలోని 'రాబందు' కథ చాలా ఆహ్లాదకరమైన సంభాషణలతో, మితమైన పాత్రలలో, అద్భుతమైన మలుపులతో ఆహ్లాదం కలిగించేదే కాక మార్గనిర్దేశకంగానూ ఉంది. రచయిత బృందావనరావుగారికి అభినందనలు.

గత అక్టోబరు సంచికలోని "అహల్య, ఇంద్రప్రస్థంలో శ్రీమంతం" కథలను గూర్చి ఆంగ్లంలో మెచ్చుకొన్న విజయవాడ లేఖకులు తెలుగులో ఎందుకు వ్రాయలేదో! ఇది "దురద్యాయం" అనను కానీ, శ్రీశ్రీ మాటల్లోనే చెప్పాలంటే దీన్ని తెలుగుతల్లి "క్షమిస్తుంది, సహిస్తుంది" ఏలనన "రచన" వంటి ఉత్తమ కథాపత్రికకు అయిదు సంవత్సరాల చందాదారులైనారు కదా! వారికి ధన్యవాదాలు.

– **భట్టారం రాధాకృష్ణయ్య** (నెల్లూరు)

జనవరి నెల 'రచన' ఆద్యంతం అత్యద్భుతం, కారణం –బాపు–రమణీయం.

స్నేహానికి నిర్వచనం బాపు–రమణీయం. తెలుగుదనానికి మరోపేరు బాపురమణీయం. 'కళాత్మకం' అనేదానికి నిర్వచనం – బాపు. 'బాపు' అంటే విపరీతమైన అభిమానమున్న నాకు ఈ నెల 'రచన' చాలా తృప్తిని కలిగింపచేసింది. ఎడారిలో దాహంతో నోరార్చుకుపోతున్న వారికి చల్లని నీరు దొరికితే కలిగే ఆనందం మాటల్లో ఎలా చెప్పలేమో అటువంటి పరిస్థితే ఏర్పడింది నాకు. ముఖ్యంగా సీతారాముడు అను బి.వి.ఎస్. రామారావుగారు వ్రాసిన 'బాపు–రమణ–నేను' సూపర్బ్. బాపురమణల గురించిన అనేక ఇంట్రెస్టింగ్ విషయాలు తెలుసుకున్నాము. బొమ్మలు, ఫొటోలు, మిగతా వారి వ్యాసాలు అన్ని చూసి చదివాక ఆనందం అందరితో కలిసి పంచుకున్నట్లైంది.

పంచభక్ష్యపరమాన్నాలు తిన్నంతగా తృప్తితో కడుపు నిండినట్టు అయింది. మనసంతా ఒక చక్కని అనుభూతికి లోనయ్యింది. ఇంత చక్కని విశేష సంచికను అందించిన మీకు హృదయపూర్వక అభినందనలు.

ఏ నెలకానెల 'ఎందుకులే' అనుకుంటూనే 'రచన'ని కొనకుండా, చదవకుండా ఉండలేకపోతున్నా. ఏదో అట్రాక్షన్. అంతకు మించి ఏదో అనుబంధం. (ఎందుకులే అనుకోవడానికి కారణం – పజిల్ అన్ని కరెక్టుగా రాసినా కనీసం పేరు ప్రచురించకపోవడం – ఎక్కడ మిస్టేక్ ఉందో కూడా తెలియదు. ఒక్కొక్కసారి ఆధారాలుసరిగా ఇవ్వరు, అదో అసంతృప్తి.

*Any how RACHANA is an attractive magazine of all.*

– ***ఉషాకిరణ్*** *(కాకినాడ)*

"బండెనక బండిగట్టి, పదహారు బండ్లు నీ గోరీ కడతం కోడుకో నిజాం సర్కరోడా..." ఇది తెలంగాణా సాయుధ పోరాట గీతం. దీనికి పేరడీ కాదు. అభినందన.

రచనెనక 'రచన'తెచ్చి పదహారు ఏళ్ళు నడిపి మా జేజేలందుకో సాయీ 'రచన' సాయి.

అయ్యా! మీకు మరొకసారి నా అభినందనలు. 'రచన' స్వీట్ సిక్ట్సీన్ అయినందుకు మరింత వృద్ధి వటుడింతై అన్నట్లు ఆకాశానికి ఎదిగి త్వరలో సిల్వర్‌జూబ్లీ చేసుకోవాలని కోరుతున్నాను.

పుస్తక సమీక్ష మేము రాసి పంపితే అంగీకరిస్తారా. సమీక్షకు పుస్తకం ప్రతి పంపాలా. ఏ సంగతీ 'రచన' ద్వారా వివరించండి.

*(అంగీకరించము. రెండు కాపీలు పంపాలి. సమీక్ష చేయడం గురించి నిర్ధారణగా చెప్పలేము – సం॥)*

'రచన'లో నా కథలు కొన్ని సాహితీవైద్యం ద్వారా ప్రచురించబడ్డాయి. వాటిని తర్జుమా చేసుకొని వేరొక పత్రికకు పంపవచ్చునా. ఇందుకు 'రచన' సంపాదక వర్గం నుంచి అనుమతి పొందాలా.

*(అనుమతి అవసరంలేదు – సం॥)*

మరొకసారి అభినందిస్తూ ముగిస్తున్నాను.

–**పెద్దాడ వెంకటేశ్వర్లు** *(సికానగర్)*

Statement about ownership and other particulars about Rachana Entinti Patrika

**FORM - IV (SEE RULE - 8)**

| | | |
|---|---|---|
| Place of Publication | : | Hyderabad |
| Periodicity of Publication | : | Monthly |
| Printers Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Publisher's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Editor's Name | : | Y.V.S.R.S. Sai |
| Whether Citizen of India | : | Yes |
| Address | : | 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |
| Names and Address of Individuals who own the News Papers and Partners or share holders holding more than one percent of the total capital. | : | Y.V.S.R.S. Sai 1-9-286/3, Vidyanagar, Hyderabad - 44 |

I, Y.V.S.R.S. Sai, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-

Date : 01-03-2007 Signature of the Publisher.

# 'కౌముది - రచన' మాసపత్రికల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కథల పోటీ ఫలితాలు

# కౌముది వికసితోత్పలాలు

ఉగాది సందర్భంగా కౌముది-రచన సంయుక్తంగా నిర్వహించిన కథల పోటీకి వచ్చిన కథలు నాణ్యత పరంగా ఎంతో తృప్తినిచ్చాయి. సకాలంలో మాకందిన 165 కథల ఇతివృత్తాలూ సమకాలీన సమాజంలోని అన్ని తరహా సమస్యలనూ వివిధకోణాల్లో స్పృశించి దర్శించాయి. రచయిత/త్రులు పోటీకని కథనంలో నేలవిడిచి సాము చేయకుండా ప్రశంసనీయమైన అవగాహన, పరిశీలనాశక్తి ప్రదర్శించారు. సందేశాల్ని- సూక్తులుగా భద్రపర్చు కోవాల్సిన వాక్యాలలో అందించడం వారి ప్రతిభకు నిదర్శనం. ఐతే- నిడివి, దస్తూరీ, పంక్తి విరామం వగైరాల ప్రాధాన్యాన్ని గుర్తించని వారి సంఖ్యామాత్రం ఇంకా గణనీయంగానే ఉంది. వచ్చిన వాటిలో ప్రచురణార్హ మైన కథల సంఖ్య, స్వీకరించని వాటికంటే ఎక్కువ కావడం ఈ పోటీలో పాల్గొన్నవారికి గర్వకారణం. ప్రచురణకు స్వీకరించని కథలు కూడా సానబెట్టని వజ్రాలు కావడం ఈ పోటీలో మరో విశేషం. ప్రచురణకు స్వీకరించిన 67 కథల్లోనూ- భాష, శైలి, కథనం, శిల్పం వగైరాల్లో కనీస స్థాయిని చేరుకుని - నవ్యతకూ, విలక్షణతకూ ప్రాధాన్యమిచ్చిన 15 అపురూప కథలను బహుమతులకు ఎన్నికచేసాం. ఈ కౌముది వికసితోత్పల పరిమళాలు పాఠకులను రంజింపజేస్తాయనీ, విమర్శకుల మన్ననలందు కోగలవనీ నమ్ముతున్నాం. పోటీలో పాల్గొన్నవారందరికీ ధన్యవాదాలు. విజేతలకు అభినందనలు. పాఠకులకు శుభాకాంక్షలు.

### బహుమతి పొందిన కథలు

**ప్రథమ బహుమతి : రు. 8,000/-**

☼ అమృతాన్ని సాధించు - వారణాసి నాగలక్ష్మి (హైదరాబాద్)

**ద్వితీయబహుమతి : రు. 5,000/-**

☼ ప్రతిబింబాలు - నండూరి శ్రీనివాస్ (బెంగుళూరు)

**తృతీయ బహుమతి : రు. 3,000/-**

☼ తాబేలు అడుగుజాడల్లో - వాసంతి (కాకినాడ)

**ప్రోత్సాహక బహుమతి : రు. 500/ లు చొప్పున) పొందిన కథలు**

☼ కొండవాగులో బంతి -మూలా సుబ్రహ్మణ్యం (బెంగుళూరు)
☼ అవాక్కయ్యారా - సోమంచి ఉషారాణి (హైదరాబాద్)
☼ కాగల క్రౌర్యం - పి. స్వర్ణకుమారి (రాజమండ్రి)
☼ ఆకాశానికి గుంజలు - శారద (అడిలైడ్ - ఆస్ట్రేలియా)
☼ నగరళం - జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి (హైదరాబాద్)
☼ నన్ను రేప్ చేయవూ - కాకాని చక్రపాణి (హైదరాబాద్)
☼ మధ్యతరగతి-మందు భాగ్యం - వెల్చేరు చంద్రశేఖర్ (విశాఖపట్నం)
☼ సందర్భం - పి. చంద్రశేఖర్ అజాద్ (హైదరాబాద్)
☼ ఉన్నోళ్ళు - చొప్పదండి సుధాకర్ (హైదరాబాద్)
☼ నీవేతప్ప ఇత:పరంబెరుంగ - సుగుణ (విశాఖపట్నం)
☼ పేషెంటుకి తెలివొచ్చింది - అవసరాల రామకృష్ణారావు (విశాఖపట్నం)
☼ ఏ ఊరు మీది - జీడిగుంట రామచంద్రమూర్తి (హైదరాబాద్)

### సాధారణ ప్రచురణకు స్వీకరించిన కథలు

☼ మలుపు - మాధవ్ మౌర్య (బెంగుళూరు)
☼ పాత సైకిల్ - టి.ఎస్.ఎ. కృష్ణమూర్తి (మదనపల్లి)
☼ సారీ రా సారిక - వియోగి (కర్నూలు)
☼ ప్రాజ్ఞి - పొన్నాడ కుమార్ (విశాఖపట్నం)
☼ మసక వెన్నెల - పింగళి వెంకట రమణరావు (హనుమకొండ)
☼ నాలుగు దినాలు - కవనశర్మ (ఇథియోపియా)
☼ సంభవామి యుగేయుగే - సురేంద్ర కె. దారా (అమెరికా)
☼ పరమార్థం - సునీల్ గూరి (హైదరాబాద్)
☼ వేరుపురుగు - ఎమ్వీ రామిరెడ్డి (హైదరాబాద్)
☼ పున్నమి చందురుడు - ఎం.ఆర్.వి. సత్యనారాయణమూర్తి (పెనుగొండ)
☼ మన్నించవా చిన్నా - ఎం.ఆర్. అరుణకుమారి (చిత్తూరు)
☼ అద్దెకు గర్భం - శింగిసెట్టి సంజీవరావు (జేపూర్)
☼ మాంగల్యానికి మరో అర్థం - శింగిసెట్టి సంజీవరావు (జేపూర్)
☼ ఒక్కడు చాలు - ఆకునూరి మురళీకృష్ణ (ఏలూరు)
☼ కఠో(రో)పనిషత్తు - పెద్దాడ వేంకటేశ్వర్లు (సి.కా.నగర్)
☼ రామరాజు - వియోగి (కర్నూలు)
☼ నీడ- నిజం - ఎం. సుగుణరావు (విశాఖపట్నం)
☼ జీవనవేదిక - విజయలక్ష్మి (హైదరాబాద్)
☼ చెత్తకథ - పొత్తూరి విజయలక్ష్మి (హైదరాబాద్)
☼ అనువైన సఖుడులే - సుగుణ (విశాఖపట్నం)
☼ వీరాభిమాని - పసుపులేటి తాతారావు (ఏలూరు)
☼ గణార్చన - కె. సుబ్బారావు (మైసూరు)
☼ కువైట్ డైరీ - కేశవరావు (కోల్‌కత)

# పాత 'రచన'లు పొందే విధానం

**చా**లాకాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | | సంచికలు | వెల | | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | US $ 30 | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 16. | ఏప్రిల్ '01 నుండి డిసెంబర్ '01 *(2001 జన్మదిన ప్రత్యేక సంచికతో సహా)* | 11 | రు. 190/- | US $ 60 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 17. | జనవరి '02 - డిసెంబర్ '02 (దీపావళి ప్రత్యేక సంచికతో సహా) | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 18. | జనవరి '03 - డిసెంబర్ '03 | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 19. | జనవరి '04 - డిసెంబర్ '04 | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 20. | జనవరి '05 - డిసెంబర్ '05 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 21. | జనవరి '06 - డిసెంబర్ '06 | 12 | రు. 240/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.

* ఏడుకొండల సాక్షిగా - లక్ష్మి భారతీరెడ్డి (కువైట్)
* గృహప్రవేశం - పింగళి (భట్టిప్రోలు) బాలాదేవి (భువనేశ్వర్)
* గమ్యం - ఛాలే (బెంగుళూరు)
* గాజుగుండె - శైలజామిత్ర (హైదరాబాద్)
* చీకట్లోంచి వెలుగులోకి - తటవర్తి రామచంద్రరావు (న్యూఢిల్లీ)
* వలయం - పెద్దింటి అశోక్‌కుమార్ (మల్లారెడ్డిపేట)
* శ్రీవాణిగారి కథ - పొత్తూరి విజయలక్ష్మి (హైదరాబాద్)
* ముళ్ళు - చంద్రశేఖర్ ఇండ్ల (హైదరాబాద్)
* ప్రియమైన నీకు - కృష్ణప్రియ (విజయనగరం)
* అంతరాలు - ఆదూరి వెంకట సీతారామమూర్తి (విశాఖపట్నం)
* అమృతవర్షిణి - పాండ్రంకి సుబ్రమణి (హైదరాబాద్)
* తిరుపల్లె - ఎలనార (???)
* విధివ్రాత - పాలెపు బుచ్చిరాజు (బరోడా)
* మౌనశంఖం - ఎమ్మెస్వీ గంగరాజు (బెర్హంపూర్)
* దిశ మారని దశ - చావా శివకోటి (ఖమ్మం)
* మార్మోసెట్ - మౌనప్రవాస్ (చెన్నయ్)
* ఏనాటికి- ఏతీరున - డి. విద్యేశ్వరి (హైదరాబాద్)
* చివరికి మిగిలినది - గంటి భానుమతి (హైదరాబాద్)
* కాడెడ్లు- ఎకరం నేల - శిరంశెట్టి కాంతారావు (పాత పాల్వంచ)
* ఆశీర్వచనం - అరుణ నిష్ఠల (కోల్‌కత)
* ఎవరైతే ఏంటి? - వాణిశ్రీ (హైదరాబాద్)
* జ్ఞాపకానికీ ప్రస్తుతానికీ మధ్య - సౌమ్య బాలకృష్ణ (హైదరాబాద్)
* నో ఫార్మాలిటీస్ - పమ్మి శేషశ్రీనివాస్ (బెంగుళూరు)
* ఋణశేషం - ద్వివేదుల సోమనాథశాస్త్రి (విశాఖపట్నం)
* భూదేవమ్మ - మంచికంటి (కొత్తపట్నం)
* హంసగీతం - ఎం. సుగుణరావు (విశాఖపట్నం)
* చాటింపు - జి.వి. కృష్ణయ్య (కొత్తపట్నం)
* మా డాడీ రాక్షసుడు - సర్వజిత్ (విజయవాడ)
* శిశిరస్వప్నం - పేరూరు బాలసుబ్రమణ్యం (తిరుపతి)

# 'కౌముది-రచన' సంయుక్తంగా నిర్వహించిన కవితల పోటీ ఫలితాలు

**ప్రథమ బహుమతి : రు. 4,000/-**

✲ కొత్తమనిషి – పెరుగు రామకృష్ణ, నెల్లూరు

**ద్వితీయ బహుమతి :: రు. 2,000/-**

✲ అద్దెకి అమ్మరికం – స్వర్ణలత, వరంగల్

**తృతీయ బహుమతి : రు. 1,000/-**

✲ కాంక్రీటు చెట్టు – ఈతకోట సుబ్బారావు, నెల్లూరు

**ప్రోత్సాహక బహుమతులు : రు. 250/- చొప్పున**

✲ గాలి గాయపడిన వేళ – పలమనేరు బాలాజీ, పలమనేరు

✲ అమ్మను విసుక్కున్న పిమ్మట...
– వంజవాక వెం. సతీష్‌కుమార్‌రెడ్డి, నెల్లూరు

✲ హత్య చేయబడిన ఆత్మ – నిశాపతి, హైదరాబాద్

✲ మాటకచేరి – ఏటూరి నాగేంద్రరావు, కావలి

✲ భయకంపం – ఏమ్వీ రామిరెడ్డి, హైదరాబాద్

✲ ది హాఫ్ బ్లెస్సెడ్ – టి. వెంకటేష్, కర్నూల్

✲ అద్యులేటరీ నుంచి అడల్టరీ దాకా....
– కె.ఎ.ముని సురేష్ పిళ్ళె, హైదరాబాద్

✲ ఇక్కడో దీపం...! అక్కడో దీపం...!!!
– శైలజామిత్ర, హైదరాబాద్

✲ ముద్ర – నాదెళ్ళ అనూరాధ, తిరుపతి

✲ పాచికలసాగు – కె.వి.వి. రావు, విజయనగరం

✲ సాపేక్షం – సుదేరా, విశాఖపట్నం

✲ 'భూగ్రామ' దేవత జాతర – యశ్వంత్, కాంతంపాలెం

*ఈ పోటీలో పాల్గొని విజయవంతం చేసిన కవితాలంకారికులందరికీ కృతజ్ఞతలు. బహుమతి గ్రహీతలకు అభినందనలు!*

## రచన శాశ్వత నిధి

ఈ ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్యవసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళికను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురించడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'.

'రచన' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు

# అన్నెమ్మ నాయురాలు

అన్నెమ్మ నాయురాల్ని, మొట్టమొదటిసారి, నేను బడిఈడు పిల్లవాడిగా వున్నప్పుడు చూసేను.

అప్పుడే బడి విడిచిపెట్టేరు. పిల్లలందరం మా ముందు నడుస్తున్న ఇద్దరి ఆడవాళ్లను దూసుకుపోతూ ఇళ్లకు పరిగెడుతున్నాం. ఎదురుపడ్డ ఆడమగ 'నాయురాలు, నాయురాలు' అంటూ దారితొలగి మావెనక వస్తూన్న ఆవిడని నవ్వుమొగాలతో పలకరిస్తున్నారు. నాపక్కనున్నవాడు 'ఉండ్రా' అంటూ నా చేయి పట్టుకొని ఆపీసేడు. మేం కూడా పక్కలకి వొసిలి అబ్బురంగా కళ్లు పెద్దవి చేసుకుంటూ ఆమె వంక చూస్తున్నాం. చేత పూజాద్రవ్యాలతో వస్తూన్న ఒక పెద్దావిడ్నీ, వెనక మరో ఇద్దరు ముగ్గురు పిల్లల్నీ, పెద్దల్నీ చూస్తూ నిలబడిపోయేం. ఆ పెద్దావిడ తనను పలకరిస్తున్న వారినందరినీ చిరునవ్వుతో తిరిగి పలకరిస్తూ ముందుకు పోతోంది. ఆమే అన్నెమ్మ నాయురాలని మావాడు చెప్పేడు.

ఆనాటి ఆమె మూర్తి ఇప్పటికీ నా మనోఫలకం నుండి చెదిరిపోలేదు.

పండుతమలపాకు ఛాయ. శరీరఅంగాల్లోగానీ, చర్మంలోనిగాని ఔన్సు కొవ్వైనా లేని కాయశరీరం. ముఖంలో కొద్దిపాటి ముడతలు. అక్కడక్కడ వెండితీగెలు తప్పితే నల్లని జుట్టు. తెల్లని బొద్దంచు కుచ్చు గుండారు కోక కట్టు. చేతులకు బంగారు మురుగులు. మెడలో ఉసిరికాయలంతేసి పగడాలతో ఏదో బంగారు నగ, కాళ్లకు వెండి కడియాలూ, అందెలు. అదీ ఆమె విగ్రహం.

ఆ తరువాత పాతిక ముప్పయి ఏళ్లకుగాని ఆవిడ్ని దగ్గరగా చూడ్డం పడలేదు.

మా వూరు ఆరు మధుర గ్రామాలతో పెద్దవూరు. అప్పట్లో చుట్టుపట్ల ఏ గ్రామానికీ లేని వసతులు – అంటే రెండు మూడు దేవాలయాలూ, చిన్న చిన్న కిరాణా కొట్లు, ఒకరిద్దరు దర్జీలు, ఒక మంచి వైద్యుడూ, పది పదిహేను మంది పెద్ద ఆసాములూ, రైతులు పండించిన మిర్చి, వేరుశెనగ, పొగాకు మొదలైన పంటలు కొని దూరపు ప్రాంతాలకు ఎగుమతి చేసే వ్యాపారులూ ఈడిగ, మేదరి, కమ్మరి, కుమ్మరి, మంగలి, చాకలి వంటి వృత్తికులాలవారూ వుండడంతో చుట్టుపట్ల అన్ని గ్రామాలవారూ ఏదో ఒక అవసరానికి మా వూరు వచ్చిపోతుండేవారు. ప్రభుత్వోద్యోగులు కూడా ఆ ప్రాంతంలో ఏ గ్రామంలో పనిబడినా అక్కడే మకాంవేసి ఆయావూళ్ళనుండి మనుషులను రప్పించుకొని తమ పనులు కానిచ్చుకొనేవారు.

ఈ ఇన్ని కారణాలవల్లే అన్నెమ్మ నాయురాలి కొత్తగ్రహారం కరణం, సముద్రపు ఒడ్డునుండే మరో గ్రామం, కరణం, మరో నాలుగు గ్రామాల కరణం, మాపెత్తండ్రిగారు కూడా మా గ్రామంలోనే వుండేవారు.

ఆసరికి నేను, మా వూరికి దగ్గరి బస్తీ చికాకోల్ హైస్కూల్‌లో చదువు ముగించుకొని ఉద్యోగం కోసం విశాఖ చేరుకున్నాను. చేసేది మాస్టారి ఉద్యోగం కాబట్టి, సంవత్సరానికి రెండు నెలలకుపైగా కుటుంబంతోసహా మా వూర్లోనే గడిపేవాడిని.

ఆ రోజుల్లో మా ఊరిక్కూడా యిప్పట్లా

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

## కాళీపట్నం రామారావు


క్రికెట్ కార్టూన్లు
భగవాన్..
సెంచరీ కొట్టాంగా.. మళ్ళీ కొన్ని మ్యాచ్‌లు ఉన్నామనిపించినా నా ప్లేస్‌కు ఢోకా లేదు...
ఈ మ్యాచ్‌లో నన్ను తప్పించాలనుకుంటే తప్పించండి.. అంతే గానీ ఫిట్‌నెస్ లేదని బోడి వంకలు దేనికి...?
క్రికెట్ కంట్రోల్ బోర్డ్
సెంచరీ కొట్టేసాంగా.. ఈ చెత్త షాట్ కొట్టి అవుటైపోయి వెళ్ళిపోతానేం...
మీ నిర్లక్ష్యం మండా.. హెల్మెట్ తేకుండా ఎందుకొచ్చారూ..?
మీ నాన్నకు అడ్వర్టయిజ్‌మెంట్ల మీద ఉన్న శ్రద్ధ ఆటమీద లేదంటున్నారు అంతా...
క్రికెటర్
ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో ఇండియా ఓడిపోవడంతో తట్టుకోలేక ఈయన బాల్చీ తన్నేసారు..

కొత్త సీరియల్ ప్రారంభం!

# గ్లేషియర్

డా|| మంథా భానుమతి



1958 :

'తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన అరేబియా సముద్రం, దక్షిణాన హిందూమహాసముద్రం, ఉత్తరాన హిమాలయ పర్వతాలు, మన దేశానికి ఎల్లలు.' పంకజం టీచర్ సోషల్ స్టడీస్ పాఠం చెప్తున్నారు.

అది తూర్పుగోదావరి జిల్లా, అమలాపురంలో, జిల్లాపరిషత్ హైస్కూలులో ఫోర్త్ ఫారం క్లాస్ రూమ్. శాంత లేచి నుంచుంది.

'అప్పుడే లేచావా? ఏంటమ్మా సందేహాల శాంతా?'

'ఆయ్! మరండీ, అంతా సముద్రం నీళ్ళే కదండీ. మరి ఖాతం, సముద్రం, మహాసముద్రం అని ఎందుకంటారండీ?'

ఒకసారి తల తడుముకుంది పంకజం టీచరు. అలా ఆవిడ చెయ్యి తల మీంచి వెనక్కి వెళ్తుంటే ఆరాధనగా చూస్తోంది శాంత. పంకజం టీచరంటే చాలా ఇష్టం శాంతకి. ఎన్ని అడ్డదిడ్డం ప్రశ్నలేసినా విసుక్కోరు మరి. అందుకే రోజూ గులాప్పువ్వు తెచ్చిస్తుంటుంది.



సోషల్ స్టడీస్ అంటే శాంతకి మహా ఇష్టం. అందులో ఏయే దేశాలు, నదులు, సముద్రాలు, పర్వతాలు,.. ఎక్కడెక్కడున్నాయో (దాన్ని జాగ్రఫీ అంటార్ట) వింటుంటే, అట్లాసు లో చూస్తుంటే టైమే తెలీదు.

'కొంచెం వెడల్పు తక్కువగా ఉండి, తక్కువ నీళ్ళతో, మూడు ప్రక్కలా నేల ఉన్న చీలిక లోకి చొచ్చుకుపోయే సముద్రాన్ని ఖాతం అంటారు. ఇంగ్లీషులో 'బే'.'

'తక్కువంటే ఎంతండీ? మన మేకల కాలవంతేనా ఉండదూ!'

క్లాసంతా ఘొల్లున నవ్వారు. శాంత బెరుగ్గా చూసింది.

'ఏయ్ ఎందుకర్రా నవ్వుతారు? పప్పుండలు నవుల్తూ, క్లాసులో ఏం చెప్తున్నారో వినరు కానీ నవ్వోటి. రాజమండ్రీ గోదావరి ఉంది కదా!' మళ్ళీ శాంత అడ్డుకుంది.

'ఆయ్! కార్తీక స్నానానికి, ఒక్కసారి బొబ్బర్లంక రేవు దాటి రాజమండ్రీ వెళ్లి చూశానండీ. అబ్బ ఎంత భయ వేసిందో..గోదారి చాలా పోటుమీదుందండి.' పంపిచ్చుద్దూ!'

పంకజం నవ్వాపుకుంది. ఆవిడకీ శాంతంటే చాలా ఇష్టం. క్లాసులో పాఠం చెప్తూంటే, అదీ, ఇదీ అడిగి విసిగిస్తూ..ముందుకి సాగనియ్యదని చిరాకేసినా.. ఎప్పుడైనా ఒక్కరోజు శాంత రాకపోతే ఎంతో వెలితిగా అనిపిస్తుంది.

అసలు శాంత ప్రశ్నల మూలానే పాఠం అంత బాగా చెప్పగలుగుతున్నా నని అనిపిస్తుంది ఆవిడకి.

'ఫర్లేదులే, నే చెప్పి వప్పిస్తాగా! ఇంతకీ ఎక్కడున్నాం మనం?'

'బంగాళాఖాతం లో నండీ.' ఓ కొంటెకుర్రాడు.

శాంత వాడికేసి గుర్రుగా చూసింది. మళ్ళీ నవ్వులు.

'సరే! అరేబియా సముద్రం లోకి వెళ్దాం ఇప్పుడు.'

'మరి, భారద్దేశం అడ్డంగా ఉంది కదండీ!' వాడే మళ్ళీ. శాంతకీ, వాడికీ సోషల్ స్టడీస్ మార్కుల్లో ఎప్పుడూ పోటీ యే. స్కూలు రైటరుగారి కొడుకు, సత్యనారాయణ.

అందరూ నవ్వుతూ హుంషారు గా వింటుంటే,

**శ్రీమతి నరిశిపురం ఆదిలక్ష్మి విశ్లేషణాత్మక నవలల పోటీలో బహుమతి (రు. 23,333/-) పొందిన నవల**

'అదే, ఆ గోదారి పాయలు 'వశిష్ఠ', 'గౌతమి'. మళ్ళీ వాటి నుంచి ఇంకో అయిదు పాయలు.. అందులోంచి కాలువలు, వస్తాయి. మన మేకల కాలవ అదన్న మాట. ఈ గోదావరి, పాయల ద్వారా వెళ్ళి బంగాళాఖాతం లో కలుస్తుంది. బంగాళా ఖాతం లోతు ఎక్కువ గా ఉన్న దగ్గర 'పోర్టు', అంటే రేవు ఉంటుంది, కాకినాడ, వైజాగ్ లాంటి చోట్ల. అక్కడికి ఓడలు రాగల్గుతాయి. ఓడలుండే చోటుని డాక్ ఏరియా అంటారు.' పంకజం టీచరు కాలువల్నీ, గోదావరి పాయల్నీ, అవి సముద్రంలో కలవడాన్నీ, బోర్డు మీద బొమ్మలేసి చూపిస్తోంది.

'అమ్మో! ఓడేనండి.' కళ్లు పెద్దవి చేసి చూసింది శాంత. 'అది మన స్కూలు కంటే పెద్దగా ఉంటుందిట కదండీ. ఏవిటో! మా నాన్నగారు బెండమూర్లంక సముద్రవే చూపించరు. ఇంక వైజాగ్ కూడానా?'

'అవును! షిప్ యార్డ్ చూడాలంటే వైజాగ్ వెళ్ళాలి. వచ్చే ఏడు ఎక్స్ కర్షన్ కి వైజాగ్ తీసుకెళ్తామని హెడ్మాష్టారికి చెప్తాలే.'

తారాజువ్వలా లేచింది శాంత. 'ఎక్స్ కర్షన్, వైజాగే!' మళ్ళీ తుస్సుమని కూర్చుంది. 'మా నాన్నగారు పాఠంచెప్పసాగింది పంకజం.

'బంగాళాఖాతం అంత మొనలా కాకుండా, వెడల్పుగా ఉండేది, అరేబియా సముద్రం. ఇవి రెండూ వెళ్ళి దక్షణం లో ఉన్న హిందూమహాసముద్రం లో కలుస్తాయి. ఎక్కడో తెలుసా?'

'కన్యాకుమారి దగ్గర.' సత్యనారాయణ. 'టీచరుగారు ప్రశ్న వేయడం తరువాయి. రెడీగా ఉంటాడు వెధవ.' శాంత గొణుక్కుంది. ఇంప్రెషన్ అంతా వాడే కొట్టేస్తున్నాడేమో అని భయం.

'అరేబియా సముద్రంలో ప్రాముఖ్యమైన రేవు ఎక్కడుంది? ఎవరికైనా తెలుసా? నువ్వు మాట్లాడకురా సత్యం.'

'బొంబాయి.' శాంత ముందు రోజే మేప్ రీడింగ్ చేసింది.

'గుడ్!'... 'నేనాన్సరిస్తే గుడ్ అనరేం?' సత్యం.

'అబ్బబ్బ! ఇద్దరికీరా బాబూ. కాసేపు క్లాసయే వరకూ మీరిద్దరూ మాట్లాడకండి.' తెచ్చిపెట్టుకున్న కోపంతో కంటిన్యూ చేసింది.

'మూడు ప్రక్కలా సముద్రం ఉందా! ఉత్తరాన పెద్ద పెద్ద మంచు పర్వతాలున్నాయి. అవే హిమాలయాలు.

మన అన్నవరం కొండ కంటే చాలా పెద్దవి.' శాంత కేసి చూసి నవ్వి అంది. 'అబ్బ పంకజం టీచరు నవ్వారు.' శాంత కి హుషారు వచ్చింది.

'అక్కడ ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉండి, శీతల గాలులు వీస్తూ ఉంటాయి. అందుకే ఇక్కడ మనకి వాన పడ్డట్టుగా, అక్కడ మంచు పడుతూ ఉంటుంది.

షుమారు ఇరవయ్యైదు కోట్ల సంవత్సరాల క్రితం, ఇండియా, ఆఫ్రికా, ఆస్ట్రేలియా, సౌత్ అమెరికా..అన్నీ కలిపి పెద్దఖండం లా ఉండేవిట. దాని పేరు 'పాంగియా'. తర్వాత లక్షల, కోట్ల సంవత్సరాలలో ఈ అతి పెద్ద దక్షిణఖండం ముక్కలవడం మొదలెట్టింది. అవే ఇప్పుడు మనకు తెలుసున్న ఖండాలు.'

శాంత, సత్యం ఒక్కసారి లేవబోయారు, ఖండాల పేర్లు చెప్పడానికి. పంకజం రిష్టువాచీ చూసుకోడం తో కూర్చున్నారు.

'అత్యంత ఆశ్చర్యకరమైన విశేషం ఏమిటంటే, పాంగియా ఖండం తిరగబడింది. అంటే, క్రింద ఉన్న అంచులు పైకి వచ్చాయి.'

తన దగ్గరున్న చేతిసంచీ లో పుస్తకాలు, పెన్నులూ తీసి తిరగేసింది. 'ఇలాగన్నమాట.'

పిల్లలందరూ కళ్ళు విప్పార్చి వింటున్నారు. 'భూమి తిరగబడిందా?'

'పాత ఖండం అంచులు, అవే కొత్తగా ఏర్పడ్డ దక్షిణ అమెరికా, ఆఫ్రికాలు ..అంతకు ముందున్న భూమిని తాకే ప్రదేశాలయ్యాయి. అంటే ఉత్తర ప్రాంతాలన న్నమాట. అప్పుడు అంటార్టికా ప్రాంతం ఏర్పడడం మొదలెట్టింది.

తర్వాత షుమారు ఆరు కోట్ల సంవత్సరాలలో, ఇండియా, ఆసియా ముక్కలు ఉత్తరానికి జరిగి.. పై భూభాగం తో కలిసినప్పుడు.. ఆ ప్రాంతం అంతా, మన గొప్ప 'హిమాలయాలు' ఏర్పడ్డాయి. రెండు బట్టలు కలిపి కుడ్తే, జాయింటు దగ్గర ఎత్తుగా ఉండదూ! అలా.

మామూలుగా మనం చూసే కొండల్లాంటి కొండల మీద.. చాలా పెద్దవి కనుక పర్వతాలంటారు.. ఇంచుమించుగా ఎంత ఎత్తుందో, అంతే ఎత్తు, మంచు తో కప్పుకు పోయి ఉంటుంది. ఆ మంచు బాగా ఘనీభవించి పోయి, ఐస్ ఏర్పడుతుంది.

అందుకే అవి హిమాలయ పర్వతాలయాయి. అంటే.. మంచు పర్వతాలు. రాళ్ళు, మట్టి తో నిండిన కొండ మీద ఏర్పడ్డ ఐసు కొండల్నే 'గ్లేషియర్స్' అంటారు.

గ్లేషియర్లు, మన రాతి కొండలెంత గట్టిగా ఉంటాయో, అలాగే ఉంటాయి. కాకపోతే ఉష్ణోగ్రత మార్పుల్తో..కొంచెం కొంచెం కరిగి నదులేర్పడతాయి. హిమాలయ గ్లేషియర్ల నించి ఏడు నదులు, చైనా, టిబెట్, నేపాల్, ఇండియా దేశాల్లోకి ప్రవహిస్తున్నాయి. ఈ నదులు మనకి పంటల్ని పండిస్తున్నాయి.'

'అంటే గ్లేషియర్లు లేకపోతే నదుల్లేవు, నదుల్లేక పోతే మనం ఉండలేం కదా టీచర్?' శాంత లేచింది. ఆ పిల్ల అంత సేపు కూర్చోడమే గొప్ప.

'గ్లేషియర్లు తెల్లగా ఉంటాయా టీచర్?' ఈసారి వెనక బెంచీ లో ఎవరో! ..అంటే అందరికీ మంచు అంటే ఎలా ఉంటుందో అని కుతూహలంగా ఉందన్న మాట.

'అవును. క్రొత్తగా ఏర్పడ్డ గ్లేషియర్లు, మల్లెపూవంత తెల్లగా ఉంటాయి. పాత గా అయిన కొద్దీ కొంచెం రంగు మారుతుంది. కొంచెం నీలంగా, బ్రౌన్ గా..'

'అంటే మాసి పోతాయన్న మాట.' సత్యం.


## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**12 సంచికలకు :: రు. 216 మాత్రమే!**
**(రు. 24 ఆదా!)**
**24 సంచికలకు :: రు. 408 మాత్రమే!**
**(రు. 72 ఆదా!)**
**36 సంచికలకు :: రు. 612 మాత్రమే!**
**(రు. 108 ఆదా!)**
**48 సంచికలకు :: రు. 816 మాత్రమే!**
**(రు. 144 ఆదా!)**
**60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!**
**(రు. 180 ఆదా!)**
**100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!**
**(రు. 500 ఆదా!)**
**జీవిత చందా : రు. 6000 మాత్రమే!**

### విదేశీ చందా వివరాలు:

**ఎయిర్ మెయిల్ ద్వారా**
**12 సంచికలకు**
**US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)**
**60 సంచికలకు**
**US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)**
***జీవిత చందా :*** **US $ 400 (or) equivalent Ind. Rupees**

గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.

'సాయంత్రం అయేటప్పటికి నీ లాగు లాగన్న మాట.' శాంత ఇచ్చుకుంది.

'ఏమైనా గ్లేషియర్స్ భుమి ఉనికికి చాలా ముఖ్యం.' బెల్ కొట్టడంతో పంకజం క్లాసు బైటికి నడిచింది.

ఆ రోజంతా శాంత కి కలలో నీలి సముద్రాలూ, తెల్లని మంచు కొండలూ కనిపించాయి.

✲ ✲ ✲

1964-

ఆరేళ్ల తర్వాత వైజాగ్ బీచ్ లో నడుస్తూ నవ్వుకుంది శాంత. బి.యస్సి ఫస్ట్ క్లాస్ లో పాసయి కాన్వొకేషన్ కి వచ్చింది.

ఫోర్త్ ఫాంలో ఉండగా ఎప్పటికైనా చూస్తానా.... అను కున్న సముద్రపు ఒడ్డున ఉంది. అవతలి గట్టు కనిపించని సముద్రం. అలా నీళ్ళలో, క్రింద ఇసుకని నీళ్ళు తీసుకు పోతుంటే, మోకాల్లోతున నించుంది. అలలు వెచ్చగా పలకరిస్తున్నాయి.


**చందా కూపను**

**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

**పేరు** :..........................................................................

**పత్రిక పంపవలసిన**

**పూర్తి చిరునామా** : ............................................................

..........................................................................................

.....................................................................................

**ఫోన్ నెం.** :                    **పిన్** ☐☐☐☐☐☐

Sub. Code No. ☐

Amount Rs..................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **50/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**65/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date :                                        Siganture

**172-173**

**1-9-286/3,**

**విద్యానగర్,**

**హైదరాబాద్ - 500 044**

Your e-mail ID : ...................................................................


'ఇంక వెళ్దామా! మళ్ళీ నువ్వు బస్ తీసుకుని మీ చుట్టాలింటికి వెళ్ళాలి. అలా ఎంతసేపు నుంచున్నా తనివితీరదు నీకు.' తనతో పాటు వచ్చిన స్నేహితురాళ్ళు హెచ్చరించారు.

శాంతని వాళ్ళ అమ్మా, నాన్నా, తీసుకు వచ్చారు కాన్వొకేషన్ కి. శాంత కజిన్ వాళ్ళు సింధియా కాలనీ లో ఉంటారు. అక్కడే దిగారు వాళ్ళు. రోజూ బస్సెక్కి, పూర్ణా మార్కెట్ దగ్గర్లో, తెలుసున్న వాళ్ళ ఇంట్లో ఉన్న ఫ్రెండ్స్ దగ్గరికి వచ్చేస్తుంది. అందరూ ఒకరోజు సింహాచలం వెళ్ళొచ్చారు. కాన్వొకేషన్ అయింది. షిప్ యార్డ్ లో ఇంజనీరుగా పని చేస్తున్న కజిన్ని అడిగింది, ఫ్రెండ్స్ కీ తనకీ షిప్ చూపించమని.

'అబ్బే! అలా అందరికీ చూపించరు. పర్మిషన్ చాలా కష్టం.' అనేశాడతను.

బస్సెక్కిస్తూ అంది రాజ్యం, 'మా అన్నయ్య రేపు షిప్ చూపిస్తానన్నాడు. ప్రొద్దున్నే వచ్చేయి.'

'నిజంగానా! నాన్నగారొప్పుకోరు కానీ, నాకు మీ దగ్గరే ఉండి పోవాలనుందే.'

'సర్లే. ఇప్పుడు వెళ్ళకపోయావంటే, రేపు అసలు పంపించరు. నడు.' అంటూ అందరూ వెనక్కి వెళ్ళిపోయారు.

మొత్తం నలుగురు, వాళ్ళ గ్రూపు. రాజ్యం వాళ్ళన్నయ్య షిప్ లో ఏదో చిన్న ఉద్యోగం చేస్తున్నాడు. అతను ఒక రూమ్ లో ఉంటాడు. ప్రక్కన వాళ్ళ చుట్టాలుంటే అక్కడ దిగారు, రాజ్యం, సుబ్బులు, జయ. వాళ్ళతోనే తనూ ఉంటే రాత్రంతా కబుర్లు చెప్పుకోవచ్చని శాంత ఆశ. కానీ వాళ్ళ నాన్నగారు ఒప్పుకోరు. ప్రొద్దున్నే ఆరింటికల్లా స్నానం చేసేసి, మంచి జార్జెట్ చీర కట్టుకుని రాజ్యం వాళ్ళున్న దగ్గరికి బయల్దేరింది.

నిన్న బీచ్ లో నుంచుని చూస్తుంటేనే షిప్ పెద్దగా అనిపించింది, దూరంనించే.

పంకజం టీచరు, వైజాగ్ పోర్ట్ గురించి చెప్తుంటే ఎంత బాగుండేది? ఎలా ఉన్నారో! పెళ్ళైందిట. ఇద్దరు పిల్లలు కూడాను. అమలాపురం లో యస్.యస్.యల్.సి అయాక, శాంత వాళ్ళు గుంటూరు వెళ్ళిపోయారు, ట్రాన్స్ ఫర్ అవడంతో. ఎప్పుడైనా సత్యం అన్ని విశేషాలతో ఉత్తరం రాస్తుంటాడు. వాడు కాకినాడ లో ఇంజనీరింగ్ ఎప్పుడూ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**'కౌముది - రచన' కథల పోటీలో ప్రథమ బహుమతి (రు. 8,000/-) పొందిన కథ**

# అమృతాన్ని సాధించు!

వారణాసి నాగలక్ష్మి

అదో అగాధం, అదో సముద్రం,
అదో అగోచర కీకారణ్యం!
హృదయం! హృదయం! హృదయం!

ఎపుడో విన్న లలిత గీతం మనసులో మెలికలు తిరుగుతోంది.

'మనసా! కవ్వించకే నన్నిలా!' ఎస్. జానకిలా వేడుకుంది నీరద. 'నేనోడిపోయి గెలుపొందినానూ...గెలిచానని నవ్వనా? ఏడ్వనా?' ఎందుకు పాడిందో అలాగ? ఏ సందర్భంలో పాడిందో? ఇంతకీ తను గెలిచిందా? ఓడిందా? గెలిచాననుకుని ఓడిపోయిందా?

''నీరదా!'' అవినాశ్ పిలుపుకి ఉలికిపడింది నీరద. తన పేరు భలే పెట్టారు నాన్న. వర్షమేఘాలంటే అంత ప్రేమ ఎందుకో? దట్టమైన నల్లమబ్బులు కమ్మేసినట్టుంది తన మానసాకాశం. ఉప్పొంగే నదులూ, ఎగసిపడే సముద్రాలూ, ఉరిమి ఉరిమి ఒక్కసారిగా కురిసే వర్షాలూ, ముంచెత్తే ఉప్పెనలూ, దిక్కుతోచని కారడవులూ, ఎంత లోతో కూడా తెలియని అగాధాలూ..... అన్ని తన మనసులోనే ఉన్నట్టనిపించింది.

"నీరదా!" అవినాశ్ మళ్ళీ పిలిచాడు గట్టిగా. పలకాలని లేదు. కానీ తప్పదు. అతనికి కోపం వస్తే చాలా యాగీ చేస్తాడు. పక్కవాళ్ళకి వినిపించేలా అరుస్తాడు. ఇంట్లో ఏమైనా, ఒంట్లో ఎలా ఉన్నా, నలుగురూ ఏమనుకుంటారో అని... సమాజం మెప్పుకోసం, ఒప్పుకోసం, ఒంగి వొదిగి బతుకుతూ, తరతరాలుగా, పడి లేచే లేచినా మళ్ళీ పడడానికి సిద్ధపడే తరంగంలాగా, అంతరంగంలోని ఆలోచనాతరంగాలు కూడా భర్తకి ఆమోదయోగ్యంగా ఉండేలాగా తమని తాము మలచుకొంటూ.... స్త్రీలెందుకిలా బతకాలి?

"నీరదా! ఎక్కడున్నావ్? వినపడడం లేదా అరుస్తున్నా?" పెద్దగా కోపంగా వినిపించింది అవినాశ్ పిలుపు.

చటుక్కున లేచి బాల్కనీలోంచి పడకగదిలోకి పరుగుపెట్టింది. మంచం మీద మెత్తటి నీలిరంగు రజాయిలోపల బద్ధకంగా పడుకుని ఉన్నాడు అవినాశ్. భావరహితంగా అతనివైపు చూసింది. ఉబ్బిన మొహం. తాగుడెక్కువై రాత్రంతా వాంతులు చేసుకోవడంతో నీరసించిన శరీరం. ఎరుపు జీరలు తేలిన ఆ కళ్ళూ, ఇంకా మత్తు పూర్తిగా దిగనట్టుగా మొద్దులా పడుకుని ఉన్న ఆ భంగిమా మనసులో జుగుప్సను రేకెత్తించాయి. అర్ధరాత్రి దాటాక తూలుతూ అతను ఇంట్లోకి రావడం, ఏదో అసౌకర్యాన్ని సూచిస్తూ అస్థిమితంగా నాలుగడుగులు వేయడం, బాత్‌రూమ్ చేరేలోపే హాల్లో కార్పెట్ మీద భళ్ళున వాంతి చేసుకోవడం, తను మళ్ళీ అగాధంలోకి కూరుకుపోవడం..... అంతా గుర్తొచ్చింది. నందిని పెళ్ళి క్రితం రాత్రి అయిపోయిందని గుర్తొచ్చింది. ఆ పెళ్ళికి ఇద్దరూ కలసి వెళ్ళాలని ముందుగా అనుకున్నారు. తను చక్కగా అలంకరించుకుని ఎదురుచూస్తూ కూర్చుంది... ముందు రోజు బాంక్ లాకర్‌లోంచి తెచ్చిన డైమండ్ పెండెంట్ మెడలో వేసుకుని! 'పదిహేను నిముషాల్లో వస్తున్నాను, రెడీగా ఉండమని' అతను క్లినిక్ నుంచి ఫోన్ చేశాడు. తన మనసులో అనుమానం ఉండనే ఉంది. అతని 'సమయపాలన' తనకి తెలియంది కాదు. అయినా ఈసారి తనని నిరాశపరుస్తాడని అనుకోలేదు!

ఆ ఫోన్ తర్వాత మళ్ళీ కబురు లేదు అతన్నుంచి. పదింటిదాకా ఎదురు చూశాక 'ఏమైపోయాడో' అని భయం మొదలైంది. మొబైల్ కనెక్షన్ దొరకలేదు. ఒకవైపు ఆగ్రహం, మరోవైపు ఆదుర్దా, కణతలు పగిలే తలనెప్పి ఒంటి గంటకి వచ్చాడు తాగి, తూలుతూ!

'మళ్ళీనా? వొద్దు భగవంతుడా ఈ

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*




# ఏది పుణ్యం!

పుణ్యం చేసిన వారు పుణ్యాత్ములు. పుణ్యం కోరినవారు? – వసుంధర

బి.ఎస్.లక్ష్మి

"ఇంతే యింక మనం... ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లు పడుంటాం... కనీసం పిల్లల భవిష్యత్తైనా చూసుకోవద్దా?... వాళ్ళూ మాలాగే వుండాలా?... చూడు, ఆ సంబంధానికి మీ చలపతి మావయ్య వెళ్ళేట్ట... ప్రయోజకుడు. ఎంచక్కా కుదుర్చుకుంటాడు కూతురికా సంబంధం.... మనం మటుకు రూపాయలూ, పైసలూ లెక్కెట్టుకుంటూ యిలాగే వుంటాం...."

అనంత ప్రవాహంలా సాగిపోతున్న పార్వతి సుప్రభాతానికి దిగ్గున లేచాను. మళ్ళీ దీపకేదో సంబంధం వచ్చినట్టుందే అనుకుంటుంటే చటుక్కున గుర్తొచ్చింది నిన్న రాత్రి నేనూ, పార్వతీ మాట్లాడుకున్న సంబంధం మాట.

"అమ్మా, పొద్దున్నే డిస్టర్బ్ అవకు. డాడీ చెప్పింది అక్షరాలా నిజం. ఏదో సంబంధం చేజారిపోతుందేమోననే ఆతృతతో అలా అంటున్నావు కాని నీకు మాత్రం మనుషుల మనస్తత్వాలు తెలీవా?" మా అమ్మాయి దీప తల్లిని సమాధానపరుస్తోంది. నా బంగారు తల్లి యింత చిన్నవయసులోనే యెంత ప్రాజ్ఞత చూపిస్తోంది? నా కూతురు కదా మరి... కూతురి మీద ప్రేమతో గుండె నిండి పోయింది. "ఆ తెలుసు అన్నీ తెలుసు... యిదంతా చూస్తుంటే నాకసలు ఏ విషయం తెలీని మొద్దు మొహాన్నైతే ఎంత బాగుండునో అనిపిస్తోంది...

పార్వతి మాటలకి "ఛుయ్"మనే కుక్కరు శబ్దంతో పాటు "ఝుయ్"మనే మిక్సీ శబ్దం వంత పలికింది. నాకు తెలుసు పార్వతి ఎటువంటి పరిస్థితిని ఎదుర్కొంటుందో. కూతురికి పెళ్ళి ప్రయత్నాలు సరిగా చేయలేకపోతున్నామేమోననే ఆతృత ఆమె చేత అలా పలికిస్తోంది.

నిన్న రాత్రి నాకూ పార్వతికీ మధ్య జరిగిన సంభాషణ గుర్తొచ్చింది. రఘురాంకి తెలిసిన సంబంధం. బాగా ఆస్తిపరులే. కుర్రాడి వుద్యోగం ఫరవాలేదు. అంతా బానే వుంది. అసలు గొడవెక్కడ వొచ్చిందంటే వాళ్ళకి కట్నం అక్ఖర్లేదుట – లాంఛనాలూ, ముద్దుముచ్చట్లూ బాగా జరిపించాలిట.

యిక్కడే పేచీ వచ్చింది నాకూ మా ఆవిడకీ. అంతటి ఆస్తిపరులు లాంఛనాలన్నారంటే అది నేను కట్నం అనుకున్న దాన్ని మించిపోతుంది. కట్నం యింతని తీసుకుంటే అది వేరే మాట. మరింక రెండు కుటుంబాల మధ్య చిన్న చిన్న విషయాలు తప్పితే ఆర్థికపరంగా తేడాలు రావు. యిటువంటి సంబంధాలైతే అస్తమానం వాళ్ళ గొప్పతనం చూపించుకుంటూ, పుట్టింటి వాళ్ళని తక్కువ చేస్తుంటే అమ్మాయెంత చిన్నబుచ్చుకుంటుందీ? దేనికీలేని శక్తి డబ్బుకుంది.

యింత వివరించి చెప్పినా అర్థం కాదే ఆవిడగారికి! ఎంత యుద్ధం చేసింది నిన్న! నాకు ప్రయోజకత్వం లేదంది. అక్ఖర్లేని విషయాలలోనించి బంగారం లాంటి సంబంధం వదులుకోవడం విజ్ఞత కాదంది. నన్ను వట్టి చేతకానివాడిగా తేల్చి పడేసింది. యిటువంటి సమయంలో నేను మునిమాణిక్యంగారిని గుర్తుచేసుకుంటాను. ఎంత అందంగా చెప్పారా మహానుభావులు! భార్యాభర్తలిద్దరూ దెబ్బలాడుకుంటుంటే ఒక విధమైన సంగీతం పుడుతుందిట. అంతటి చక్కటి సంగీతాన్ని నిన్న రాత్రి నేనూ, మా ఆవిడా కరువుతీరా ఆస్వాదించాం. బహుశా అది ఈ రోజు కూడా కొనసాగుతుందేమో...

"ఆ సంబంధానికి చలపతి వెళ్ళేట్ట...."

కాఫీ అందిస్తూ నెమ్మదిగా మొదలెట్టింది పార్వతి. అంటే ఆవేశపడకుండా స్థిమితంగా నాతో వాదనకు సిద్ధపడే వచ్చిందన్నమాట.

"మంచిదే కదా.." అన్నాను ఏ భావమూ బైటకి తెలీకుండా.

"మనకన్న ఎక్కువివ్వగలడా చలపతి? పదో పరకో తక్కువైతే అప్పో సప్పో చేసి పిల్ల పెళ్ళి చేసుకోవాలి కాని బంగారం లాంటి సంబంధం చేజేతులా వదులుకుంటారా?"

నన్ను ఒప్పించడానికి ప్రయత్నం చేస్తోందని అర్థమైంది.

నచ్చచెప్పడానికి ప్రయత్నించాను.

"చూడు పార్వతీ, యిది పదీ పరక్కీ సంబంధించిన విషయం కాదు. అమ్మాయి భవిష్యత్తుకి సంబంధించింది. వాళ్ళు డబ్బు మనుషులు. నాకు తెలుసు. ఈ రోజు కూడా ఆ తండ్రి కన్సల్టేషన్‌తో రోజుకి మూడు వేలు సంపాదిస్తాడు. వాళ్ళ కోరికలు కూడా అదే ఎత్తులో వుంటాయి. తప్పులేదు. అది వాళ్ళ విషయం. కాని నేను ఒక మామూలు గవర్నమెంటాఫీసర్ని. మన ఆర్థిక స్తోమత నాకు తెలియంది కాదు. డొనేషన్ కట్టి రవిని యింజనీరింగు చదివిస్తున్నాం. దీప పెళ్ళికి

(మిగతా భాగం పత్రికలో చదవండి)




ప్రతి నదీ పరివాహక ప్రదేశాలకీ ఒక ప్రత్యేకమైన సంస్కృతి ప్రధాన సంస్కృతి నుంచి కొద్ది మార్పులతో ఏర్పడుతుంది. లభ్యమయ్యే సహజ వనరులూ, భౌగోళిక పరిస్థితులూ, పండే పంటలూ ఆయా ప్రాంతాల వారి జీవన విధానాలను శాసిస్తాయి. ఈ జీవన విధానాన్ని ఆవిష్కరించే కథలు ఆయా ప్రాంతాల సాహిత్యానికి వన్నెలు చేకూరుస్తూనే, ఆ సమాజం తాలూకు వాస్తవ చిత్రాల్ని ప్రజల ముందుంచుతాయి. సామాజిక స్పృహని కలిగుండే వెతల్ని వెలికి తీస్తాయి. మన దేశంలో అన్ని భాషల్లోనూ యిలాంటి కథలు ఆయా ప్రాంతాల నదుల పేరిటో, నగరాల పేరిటో సంకలనాలుగా రావడం తరుచుగా జరిగేదే. సాహిత్యాభిలాషుల కృషి ప్రయత్నమే ఈ సంకలనాలన్నీ.

యిదే కోవలో శ్రీకాకుళ సాహితి వారిదివరలో ఉత్తరాంధ్రలోని వంశధార, నాగావళి నదుల పేరిట రెండు కథా సంకలనాలు వేసుకురావడం జరిగింది. 'జంఝూవతి కథలు' అనే ఈ కథా సంకలనం వారి మూడో ప్రయత్న ఫలం.

ఈ సంకలనంలో కాళీపట్నం రామారావు (అన్నెమ నాయురాలు) – సాటింపు (డా. బి.వి.ఎ.రామారావు నాయుడు) – ఉరులు (మల్లిపురం జగదీశ్) – కళింగ ఎక్స్‌ప్రెస్ (కొప్పల భానుమూర్తి) – వేరుపాట్లు (తయ్యా వెంకట రమణమూర్తి) – మొదళ్ళు చిగుళ్ళు (దాసరి రామచంద్రరావు) – భస్మసింహాసనం (పంతుల కమలకుమారి) ఆటు – పోటు (చింతాడ తిరుమలరావు) – ముంపు (గంటేడ గౌరునాయుడు) – రెక్క సాగని కథ (నాగుల మహంతి రమణమూర్తి) – పొగ (చలం జి.ఎస్) – విరమణలేని (ఉపాధ్యాయుల గౌరీ శంకరరావు) – అనగా అనగా ఒకరోజు (పత్తి సుమతి) – చేదు ఫలం (పంతుల జోగారావు) – భూతాల స్వర్గం (చింతల అప్పలనాయుడు) – నీడ (పి.వి. నరసింహారావు) – అస్తమయం (ఎ.వి. రెడ్డిశాస్త్రి) – బందెల దొడ్డి (కె.వి. కూర్మానాథ్) – చెలగాటం (ఆప్త చైతన్య) – పిల్లల కోడి (ఆర్. రామకృష్ణ) – షా. (అట్టాడ అప్పలనాయుడు)–మొత్తం యిరవై యొక్క రచయితల




*జంఝూవతి కథలు:* *కథా సంకలనం: ప్రచురణ–శ్రీకాకుళ సాహితి: వెల–100 రూ.; ప్రాప్తిస్థానం: శ్రీకాకుళ సాహితి, విశాఖ 'ఏ' కాలనీ, శ్రీకాకుళం–532001; అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలోనూ లభ్యం.*

కథలున్నాయి.

ఏ ప్రాంతానికి చెందినవైనా నగర నేపథ్యంలో చెప్పిన కథల్లో సామాజిక స్పృహతో బాటు కొంత అభివృద్ధి జరిగినట్టూ, అభ్యుదయం సాధించినట్టూ, జీవన ప్రమాణాలు పెరిగినట్టూ కనిపిస్తుంది. యిందులో కొంత వాస్తవమున్నా ఈ అభివృద్ధిని దేశానికంతటికీ అన్వయిస్తే అందులో వాస్తవముండదు, కృతకం తప్ప! గ్రామీణ జీవన ప్రమాణాలే దేశప్రగతికి సిసలైన కొలబద్దలనేది నిర్వివాదాంశం. ఈ సంకలనంలోని కథలన్నీ ఉత్తరాంధ్ర గ్రామ వాసుల కన్నీటి గాథలే (దేశంలోని చాలా గ్రామాల పరిస్థితి యిందుకు భిన్నంగా లేదు).

సాగేది ప్రజా ప్రభుత్వమే అయినా, ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజా నాయకులదే అయినా – రాజ్యాంగ నిబంధనలని తుంగలో

తొక్కి, నైతిక విలువలకి తర్పణాలు వదిలేసి ధన దాహంతోనూ, అధికార దాహంతోనూ సాగుతున్న పాలనలో గ్రామీణ వ్యవస్థ అస్తవ్యస్థంగా మారిపోయింది. నగరాలకి అన్నం పెట్టిన చేతులే నగరాల్లోకి పోయి అడుక్కుంటున్నాయి. ప్రజానాయకులు - ప్రభుత్వాధికారుల- కాంట్రాక్టర్ల కుమ్మక్కుల మధ్య గ్రామీణ జీవితాలు నలిగిపోతున్నాయి. సహజంగా అమాయకంగా ఉండే గ్రామజీవులను మోసంచేసి వారి సమాధుల మీద పునాదులు వేసే పెట్టుబడిదారుల జులుం పెత్తనం సాగిస్తోంది. యివీకాక సాంప్రదాయాల పేరిటా, ఆనవాయితీల పేరిటా తమ బ్రతుకుల్ని తామే దుర్భరం చేసుకొనే గ్రామస్థుల సంఖ్యకీ కొదవలేదు. యివీ, యివన్నీ యితివృత్తాలుగా ఈ కథాసంకలనంలోని కథలన్నీ ఆవిష్కరించబడ్డాయి. దైన్యంతో కూడిన ఒక్కొక్క కథా పాఠకుల మనస్సుని ఆర్ద్రతో నింపివేస్తాయి.

- దేశాభివృద్ధికి కారకులైన శ్రామికుల శ్రమశక్తిని దోపిడీ చేసే కపట జీవితోద్ధారకుల గురించీ, ఆటగాళ్ళను (సినీ నాయికా నాయకులు?) దేవతలుగా ఆరాధించి దిగజారడం గురించీ, 'మావో' సూత్రీకరణలకి వక్రభాష్యం చెప్పే ప్రజాపోరాట నాయకుల గురించీ ఆవేదన-

- గ్రామదేవత ప్రీత్యర్థం గ్రామంలోని మోతుబరులు ఓ కుటుంబంలోని మూడు తరాల పురుషుల్ని 'సిరిమాను' చివర వ్రేలాడమని నిర్బంధం చేస్తే ఓ బడాబాబుని కాల్చివేసి అదృశ్యమైన ఎర్రక్క యిటువంటి సమాజానికి సమాధానమా -

- నైతికమైన మద్దతు పుష్కలంగా లభించందే మంచి వాళ్ళు కూడా సమాజానికి చేయగలిగిందేమీ ఉండదు. అడవిలో క్రూరమృగాలున్నాయని సాధుజంతువులన్నీ ఎక్కడికి పారిపోతాయి? తప్పించుకొంటూ, తమ్ము తాము రక్షించుకుంటూ ఉంటాయి. సమాజం అడవిలా తయారైనప్పుడు బలహీనుల పరిస్థితీ అంతే నన్న నైరాశ్యమూ -

- గిరిజనులు కొండల్లో పసుపు పంట పండిస్తే, ఆ కొండలూ నావే, ఆ పంటా నాదేనన్న షావుకారి గాండ్రింపులూ -

- గ్రామ సంస్కృతిలో భాగమైన జంగందేవర గంట కూడా అప్పులవాళ్ళ పాలై గళమెత్తిపాడే ఆ గొంతులు మూగపోవడం -

- పనికి ఆహారపథకం కింద యంత్రాలతో చెరువులూ, కాల్వల్లో పూడిక తీసి, రోడ్లు విస్తారంచేసి, ఆ మట్టినంతా పల్లె ప్రజల నోట్లో కొట్టి బియ్యాన్ని దొంగ బిల్లులతో తరలించడం, గత్యంతరం లేక వలసపోతే మొదళ్ళు కూలిన మానులకి చిగుళ్ళెలా చిగురుస్తాయన్న భయం వెంటాడడం-

- వర్షమూ లేక, వరదా రాక చేలన్నీ పుడుతూనే ముసలితనం మీద పడ్డ శిశువుల్లా వడలిపోయి, కుటుంబాలకు కుటుంబాలు మట్టి పాలైతే వారి శల్య భస్మంతో ఉత్పత్తులు తయారు చేసే వ్యాపార ధోరణులూ-

- నీటి ప్రాజెక్టుల రూపకల్పన జరిగినప్పుడు మీరు భూవులున్నవారికి నష్టపరిహారమిస్తారు. లేనివారికో? ఎవ్వరైనా వలసవెళ్ళడమంటే యింటి నాలుగ్గోడలనీ, ఊరి నాలుగు వీథుల్నీ విడిచి వెళ్ళడం కాదు. తరతరాల నుండీ కూడగట్టుకున్న అనుభూతుల్నీ, అనుభవాల్నీ, అనుబంధాల్నీ వదిలి వెళ్ళడం! వాటికి పునరావాసం చూపించగలరా? అని ప్రశ్నించడం-

యిలా, యింకా ఎన్నో విధాలుగా అన్ని కథలూ మనల్ని కదిలిస్తాయి.

వంశధారలో పట్టిన చేపల్నమ్మి, పెళ్ళయిన మూడు సంవత్సరాల తర్వాత మొదటిసారిగా భార్యకు చీర కొని యింటికి వెడ్తాడు ఎర్రన్న. పెళ్ళీడు కొచ్చిన చెల్లెలూ, తల్లీ యాగీ పెడ్తారు. తల్లి మాటలకు పౌరుషం వచ్చి అమాయకురాలైన భార్యని తీసుకుపోయి ఎర్రన్న వేరు కాపురం పెడ్తాడు. ఎర్రన్న తండ్రి భార్యని మందలించబోతే, "ఈ చిన్న కొంపలో యింతమంది మధ్య వాళ్ళకి సంసారసుఖం లేదు. కోడలి కడుపు పండాలంటే వాళ్ళకి వేరు కాపురం తప్పదు" అంటుందామె. మత్స్యకారుల దుర్భర జీవితాన్ని వర్ణిస్తూనే యిలాంటి కొసమెరుపునివ్వడం కథకి నిండుదనాన్నిచ్చింది. 'జంఝావతి కథలు' సంకలనంలో చోటుచేసుకొన్న ఈ వంశధార కథ ఈ కొసమెరుపు వల్ల వైవిధ్యంతో ఉంది.

సందర్భాన్ని బట్టి కొంత ఊహించుకోగలిగినా, ఉత్తరాంధ్ర మాండలిక పదాల అర్థాన్ని ఆకళింపు చేసుకోవడం ఈ సమీక్షకుడికి కొంత అసౌకర్యాన్ని కలిగించింది. ప్రతి కథకిందా క్లిష్టమైన పదాలకి అర్థాల వివరణ యిస్తే సమస్తాంధ్ర ప్రజలకీ ఉత్తరాంధ్ర తెలుగు సొగసులు తెలుస్తాయి. యిదే న్యాయం ప్రతి మాండలీకానికీ వర్తిస్తుందని ప్రచురణకర్తలు గ్రహించవలసిన అవసరం ఉంది.

- పి.వి.ఆర్.

**ప**న్నెండో ఏట పదహారేళ్ళ కుర్రాడితో వివాహం. మొదటి ఉగాదికి మొగుడొస్తే ఏంచెయ్యాలో తెలియక చెరువుగట్టుకెళ్ళి స్నేహితు రాళ్ళతో ఆడుకొని, యింటికి తిరిగివచ్చిన తర్వాత ఆ మొగుడనే వాడి చేత చెవి మెలిపెట్టించుకొని శిక్ష అనుభవిస్తుంది (మొదటి ఉగాది).

చదువుకొన్న ఆడవాళ్ళు మా చదువుకోని స్త్రీలను చూసినంత హీనంగా మీ చదువుకొన్న మగాళ్ళు చదువుకోని పురుషులను చూడరు (రేపటి ఆకాశంలో హరివిల్లు).

ఆడదానికి బద్ధకమూ, మగవాడికి పరధ్యాసా పనికిరావు (పుస్తకాలూ-పరధ్యాసా).

సాధారణంగా ఇల్లాళ్ళు తమ చిన్ననాటి ఉత్తరాలను ఏవిజేస్తుంటారు. ఒకనాడు తల్లి చదివి వినిపించేది. యిప్పుడు వాటిని పిల్లలు చదువుతారేమోనని భయం (నా హార్మోనీ పెట్టెలో

ప్రేమలేఖలు).

గేదెలు కూడా స్త్రీ జాతే కాబట్టి వాటికి సమాజంలో ఉండే స్త్రీ మనోభావాలు తెలుస్తాయి (గేదె మనసులు).

మన ఆంధ్రలో పల్లెటూళ్ళు తెలిసో, తెలియకో సానిదానిలా షోకు చేసుకున్న శాస్త్రులుగారి కూతుర్లా ఉంటాయి (మా తెలుగు తల్లికి మల్లెపూదండ).

నదులూ, కాలువలూ, చెట్లూ, పడవలూ, పొలం గట్లూ, తోటలూ, దొడ్లూ-వీటి మధ్యన పెరిగిన అమ్మాయిలకి పార్కులో ప్రకృతి సౌందర్యాన్ని జూలో జంతువుల్నీ, సినిమాలో వనదేవతల్నీ చూసి మురిసిపోతుంటే ఆత్మహత్య చేసుకున్నట్లుండదూ? (నదీ నదీ గోస్తనదీ).

గోడకి మేకులు కొట్టుకోవాలంటే స్వంత యిల్లంటూ ఒకటి ఉండి ఏడ్వాలిగా! (గృహస్థాశ్రమం).

భీముడు గద పట్టుకున్న చేత్తోటే గరిటకూడా పట్టుకొన్నాడు. యిప్పుడు మన లేడీస్ గరిట పట్టుకొనే చేత్తోనే కలం పట్టుకొన్నారు (గరిట్లూ-చెంచాలు).

భార్యగా అసమర్థురాలైన స్త్రీ సంఘసేవికగా రాణిస్తుంది-లెక్కలు రాని స్టూడెంటు వచన పద్యాలు జోరుగా రాస్తాడు-కథలు బాగా రాయలేని వారు ప్రశ్నలకు జవాబులిస్తారు (పీటర్స్ ప్రిన్సిపల్)

బయట అంటుకొన్న మంటల్నీ, కడుపులో మంటల్నీ చల్లార్చుకోడానికి నీళ్ళు కావాలి (నీళ్ళ కోసం నిప్పుల మాట).

సంగీతం ఎక్కడ ఉంది అనేవారికి జవాబు సంగీతం ఎక్కడలేదు (సంగీత సరస్వతి).

స్వర్ణదేవాలయం శిక్కులకు మాత్రమే కాదు, భారతజాతికి మొత్తం పవిత్రస్థలం. అంచేత శిక్కు సోదరులకు తగిలిన ప్రతి గుండు దెబ్బ భారత మాతకు గుండెమీద దెబ్బ. సర్దార్జీలు లేని భారతాన్ని ఊహించగలమా (సంత్‌శ్రీ అకాల్).

యివన్నీ యిలాంటివింకెన్నో ఆరో తరగతి పాసుకాని ఓ యిల్లాలి మనసులో చెలరేగిన భావాల పరంపరలు. 1967వ సంవత్సరం నుంచీ 25 సంవత్సరాల పాటు ఆంధ్రజ్యోతి సచిత్రవార పత్రికలో అవిరామంగా నిర్వహించబడిన 'ఇల్లాలి ముచ్చట్లు' అనే శీర్షికలో 'సీత' గారనే ఓ సామాన్య గృహిణి తనకు తాను తనలోనే అనుకొంటున్నట్లుగానే అని, తన చుట్టూతా వున్న సమాజంపై విసిరిన శరపరంపరలు. వందలాది ముచ్చట్లలో సునాయాసంగా అలనాటి సామాన్య గృహిణి సమగ్ర స్వరూపాన్ని చిత్రిస్తారు. సమాజం పట్ల ఆమె వైఖరిని చాలా గడుసుగా వ్యక్తం చేస్తారు.

సాహిత్యమంటే శాశ్వత విలువలుగలదిగా, జర్నలిజం అంటే తాత్కాలిక విలువలుగలదిగా అనుకొనే అధిక జనాభిప్రాయానికి విరుద్ధంగా-సామాన్యులునూ, సాహితీ దురంధురులనూ అందర్నీ అలరించిన ఈ శీర్షికలోని 'సీత' గారి భావజాల పరంపరల్ని ఉత్తమ విలువలుగల శాశ్వత జర్నలిజం కింద జమకట్టేస్తారు కొడవటిగంటి కుటుంబరావుగారు.




**ఇల్లాలి ముచ్చట్లు:** కలం:పురాణం సీత - ప్రచురణకర్తలు: నవోదయ బుక్‌హౌస్, 3-3-859/1/ఎ, ఫస్ట్‌ఫ్లోర్, కాచిగూడ, హైదరాబాద్-27; పేజీలు:402, మూల్యం: రూ॥150/- అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలోనూ లభ్యం.

'ఆనాటి సీతాదేవికిలాగే ఈనాటి సీతలకి కూడా ముచ్చట్లు తక్కువా, యిక్కట్లు ఎక్కువాను. ఆ బాధనీ, ఆ ఆవేదననీ ముచ్చటగా వ్యక్తం చేశారు. పురాణం సీతగారు' అంటారు రావి శాస్త్రిగారు. ఆయన వీటిని వ్యాసాలన్నారు.

'యివన్నీ సంపుటిగా వస్తే దానికి వేరే సర్టిఫికేట్లూ, ప్రశంసాపత్రాలు అవసరంలేదు. పత్రికలో ప్రచురణకాలంలో వచ్చిన ప్రశంసాపూరకమైన వేలాది ఉత్తరాలు చాలవా?' అంటారు నండూరి రామమోహనరావుగారు.

యికపోతే ఎందరో రచయితలు అసంఖ్యాకమైన తమ రచనల్లో ఆవిష్కరించిన ఒకే పాత్రని సజీవం చేసిన ఉదాహరణలున్నాయి.

(సర్ ఆర్థర్ కానన్ డాయల్ సృష్టించిన షెర్లాక్ హోమ్స్ పాత్ర యిటువంటిదే) కలం పేరుతో రచనలు చేసేవారు, ఒకే కలంపేరుతో రచనలు చేసే దంపతులూ తెలుగు సాహిత్యరంగానికి కొత్తకాదు. చేసిన రచనలు త్వరగా వెలుగు చూస్తాయన్న తాపత్రయంతో స్త్రీల నామధేయాలతో రాసిన పురుష రచయితలకీ కొదవలేదు.

అయితే ఓ కలం పేరునే సజీవం చేసిన ఘనత 'ఇల్లాలి ముచ్చట్లు' శీర్షికకే దక్కుతుంది. ఈ ముచ్చట్లు అవిరామంగా ప్రచురితమయ్యే కాలంలో కూడా 'పురాణం సీత' అనే ఆవిడ వీటిని చాలా చక్కగా రాస్తున్నారనుకొనేవారు. యితర శీర్షకల నిర్వాహకులలా ఆవిడ ఫోటోనెప్పుడూ ప్రచురించలేదు. అలనాటి ఆంధ్రజ్యోతి యాజమాన్యమూ, ఈనాడు ఈ సంపుటి ప్రచురణకర్తలూ ఈ విషయమ్మై యిదమిత్థంగా విశదీకరించకపోవడంలో ఏమంత సబువు కనిపించదు. పురాణం సుబ్రమణ్యశర్మగారు తమ యిల్లాలి దేహంలో పరకాయ ప్రవేశం చేసి, పన్నెండేళ్ళ వధువుగా, అరడజను మంది సంతానానికి తల్లిగా (ఒకమ్మాయి పేరు సీతని ఓ ముచ్చట్లో (ఆ ఉగాది మళ్ళీ వస్తుందా?) లో అనడంలో శర్మగారు తేలిపోయారనిపిస్తుంది) పాతిక సంవత్సరాలు అవిశ్రాంతంగా పాఠకులతో ముచ్చటించిన గృహిణిగా అద్భుతంగా జీవించి, 'పురాణం సీత' అనే ఆవిడే ఈ శీర్షికని నిర్వహించారన్న భ్రాంతిని కలిగించి, లేని ఓ రచయిత్రిని సజీవం చేసారంటే, ఆయన భావనా పటిమకు జోహార్లర్పించక తప్పదు.

ఎఫెక్ట్ కోసమో, మార్కెటింగ్ స్ట్రేటజీ కోసమో శర్మగారు ఆడపేరుతో రాసి ఉండవచ్చు. అందరికీ తెలిసిన విషయమే అయినా దాన్ని అక్షర రూపంలో ఈరోజు వరకూ వెల్లడి చేయకపోవడంలో గల అంతరార్థం తెలియదు. మరోతరం పోయిన తర్వాత ఎవరైనా సుబ్రమణ్యశర్మగారి జర్నలిజం మీదా, రచనల మీదా పరిశోధనచేసి ఏ సిద్ధాంత వ్యాసమో రాయసంకల్పిస్తే, అశేషాంధ్ర ప్రజానీకాన్నీ అలరించిన ఈ యిల్లాలి ముచ్చట్లు ప్రస్తావనలోకి రాకుండా పోయే ఆస్కారముంది కదా? సుబ్రహ్మణ్యశర్మగారీ అవతారం ఎత్తడంలో గల కథాకమామీషు గురించి వారికి సన్నిహితులైన నందూరి రామమోహనరావుగారుకాని, మరెవరైనా కాని యిదే సంపుటిలో రాసి ఉంటే ఓ సత్యం శాశ్వతంగా అక్షరరూపంలో ఉండిపోయేది. యిప్పటికైనా మించిపోయింది లేదు–రామమోహనరావుగారితో ఓ వ్యాసం ఈ విషయమై రాయించి 'రచన'లో ప్రచురిస్తే ఆసక్తికరంగా ఉంటుంది.

నూటికి నూరుపాళ్ళు తెలుగుదనం ఉట్టిపడే ఈ ఒకటి తక్కువ నూట అరవై ముచ్చట్లు సంపుటి మీ గృహగ్రంథాలయానికి సార్థకత చేకూరుస్తుంది.

*కొసమెరుపు:* సమీక్షకు కొసరు మెరుపేమిటని కనుబొమలెగరవేయొద్దు! 2400 జనవరి "రచన" మాసపత్రికలో (యిది ఇరవై నాల్గవ శతాబ్దపు ఆఖరి సంవత్సరంలో మొదటి మాసమో లేక ఇరవై అయిదవ శతాబ్దపు మొదటి సంవత్సరపు మొదటి మాసమో ఆ కాలం వాళ్ళే నిర్ణయించుకొంటారు) 'తెలుగు సాహిత్యము–స్త్రీ రచయితలు (రచయిత్రులు)' అన్న వ్యాసం ప్రచురితమైంది....

'ఇరవయ్యో శతాబ్దంలో స్త్రీలు కలంపట్టి అన్ని సాహిత్య ప్రక్రియల్లోనూ తమ సత్తా నిరూపించుకొన్నారు....పత్రికా సాహిత్యంలో పాతిక సంవత్సరాలు అవిరామంగా 'యిల్లాలి ముచ్చట్లు' అనే శీర్షికను పురాణం సీత అనే రచయిత్రి అత్యంత ప్రతిభావంతంగా నిర్వహించారు. అయితే ఆమె జీవిత చరిత్ర వివరాలు యిదమిత్థంగా తెలియవు'......

– పి.వి.ఆర్.

**ఓ** శతాబ్ద కాలాన్ని ప్రమాణంగా కనక తీసుకొంటే ఆ శతాబ్దపు 'సమాజస్వరూపాన్ని' – సాధించిన విజ్ఞాన, సాంకేతిక పురోభవృద్ధి ద్వారా, భాషా సాహిత్య పరిణామాల వల్లా, నెలకొన్న రాజ్యపాలనా వ్యవస్థ ద్వారా చిత్రీకరించవచ్చు. ప్రజల భావజాలంలో వచ్చిన మార్పులను అభివ్యక్తీకరించడానికి సాహిత్యాన్ని మించిన సాధనం లేదు. మనం ఎప్పటికప్పుడు మార్చుకొంటున్న సమాజ స్వరూపంలో భాగమైన భాష కూడా ఆ మార్పులకతీతం కాదు. గ్రాంథిక భాషను నిరసించకపోయినా, ప్రజాబాహుళ్యానికి సులభగ్రాహ్యం కాని భాష కావ్యరచనకే పరిమితమైపోతుందికాని, సమాజ వికాసాని కుపయుక్తం కాదని నమ్మిన వారిలో కీ.శే. గిడుగు రామ్మూర్తి పంతులుగారొకరు (1863–1940). అక్కిరాజు రమాపతిరావుగారు 'నా విన్నపం' అనే ముందు మాటల్లో భాషా సంస్కరణపట్ల గిడుగువారి నిశ్చితమైన అభిప్రాయాన్ని గురించి సంక్షిప్తంగా వ్రాసినా సమగ్రభావంతో తెలియజేయడంవల్ల – 20వ శతాబ్దపు పూర్వార్థంలో జరిగిన భాషా సంస్కరణోద్యమాల గురించి ఓ అవగాహన ఏర్పడుతుంది. అయితే "ఉదాత్త చరితుడు గిడుగు" అన్న పుస్తకం పేరును సార్థకం చేయాలన్న ఉత్సాహంమూలానో ఏమో, విశ్వనాథవారినీ, శ్రీశ్రీని ప్రస్తావనలోకి తీసుకురావడం జరిగింది.

"---గిడుగువారు ఒక గొప్ప జీవనది. విశ్వనాథ, శ్రీశ్రీలు మహా ప్రతిభులే కావొచ్చు. కాని గిడుగువారి వంటి గొప్పవ్యక్తిత్వం కాదు వాళ్ళది. ప్రతిష్ఠ, ధనాగమం, పదవి, హోదా ఏదీ దృష్టించకుండా నిర్మమంగా, నిర్మలంగా, నిస్వార్థంగా భాషాసేవ చేసిన వారు గిడుగువారు" అని రమాపతిరావుగారు తమ మాటల్లో ఆ యిద్దరి మీదా నీలినీడలు ప్రసరింపజేయడం అవసరమా అనిపిస్తుంది పుస్తకం చదివిన తర్వాత.

రామ్మూర్తి పంతులుగారి మనవడు శ్రీ గిడుగు రాజేశ్వరరావు తాతగారి జీవితగాథను క్లుప్తంగా వ్రాసే ప్రయత్నంగా, అక్కడక్కడా

చెల్లాచెదురుగా లభించిన ఆయన వ్రాతల్నీ, పుస్తకాలలో ఆయన గురించి యితరులు వ్రాసిన ప్రస్తావనల్నీ, ఆయన వ్రాసుకొన్న డైరీలను సేకరించి, విషయాలను సమీకరించి ఈ పుస్తకాన్ని తీసుకురావడం (రచించడం) జరిగింది.

గిడుగువారి జననం శ్రీకాకుళానికి యిరవై మైళ్ళ దూరంలో ఉన్న పర్వతాల పేటలో 1863లో జరిగింది. విక్రమదేవవర్మ, గురజాడ అప్పారావుగారు, ఆదిభట్ల నారాయణదాసుగారు బాల్యస్నేహితులు. ఆనాటి మెట్రిక్యులేషన్ పాసయిన రామ్మూర్తి పంతులుగారు మన్యప్రాంతంలో ఉండే పర్లాకిమిడి గ్రామంలో ఉపాధ్యాయ వృత్తి నారంభించారు. ప్రైవేటుగా అప్పటి ఎఫ్.ఏ. పరీక్ష (యిప్పటి యింటర్మీడియేట్ లేదా క్లాస్ 12) వ్రాసి, 1882లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. చిన్నతనం నుండీ ఆయన పట్టుదలతో నేర్చుకొన్నది సంస్కృత భాష. 1884లో రామ్మూర్తిగారు ఆంగ్ల, సంస్కృత భాషల్లో పట్టభద్రస్థాయి పరీక్షలు వ్రాసి విజయం సాధించారు. అప్పటికే ఆయన వివాహం జరగడం, మామగారు పోవడం, నిరాశ్రయులైన అత్తగారు, యిద్దరు బావమరుదుల బాధ్యతల్ని నెత్తిమీద వేసుకోవడం జరిగింది. ఆ పరిస్థితుల్లో ఆయన చరిత్ర, పొలిటికల్ ఎకనమిక్స్‌ని పాఠ్యాంశాలుగా తీసుకొని, పట్టభద్ర పరీక్షలోని మూడవ భాగాన్ని పూర్తి చేసి, 1895 పట్ట పరీక్షలో ప్రథమ శ్రేణిలో నిలిచారు. ప్రెసిడెన్సీలో ద్వితీయ స్థానాన్ని సంపాదించారు. పాఠశాల 1896లో కళాశాలగా మారడంతో అందులోనే చరిత్రోపన్యాసకునిగా పదోన్నతి పొందారు. 30 రూపాయల జీతంతో ప్రారంభించిన ఉపాధ్యాయ వృత్తిలో వంద రూపాయల జీతంకు చేరుకోవటంతో ఆనాటి ప్రమాణాల ప్రకారం ఆర్థికంగా నిలదొక్కుకోలిగారు. ఆర్థికపరమైన వెసులుబాటు కలగడంతో దేవాలయాల గోడల మీద చెక్కబడ్డ శిలాశాసనాల మీదా, పర్లాకిమిడి ప్రాంతపు సవర భాష మీదా ఉత్సుకత పెంచుకొని అధ్యయనమారంభించారు. 20వ శతాబ్దపు ప్రారంభంలో శిష్ట వ్యావహారిక భాషోద్యమంలో పాల్గొనడానికి ఈ అధ్యయనం ఆయనకెంతగానో ఉపకరించింది.

రామ్మూర్తిగారు సంయమనంతోనూ, ధీరోదాత్తతతోనూ ఎదుర్కొన్న కొన్ని సంఘటనలూ, పరిస్థితులూ ఆయన దృఢమైన వ్యక్తిత్వాన్ని నిరూపిస్తాయి. గురజాడ అప్పారావు, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి వంటి మహామహులతో కలిసి భాషోద్యమంలో పాల్గొని తమ వంతు పాత్రని దిగ్విజయంగా నెరవేర్చి పలువురు సమకాలీనుల ప్రశంసలందుకొన్నారు. 1913లో బ్రిటిష్ ప్రభుత్వం రామ్మూర్తి పంతులుగారికి రావుసాహెబ్ బిరుదు ప్రదానం చేసింది.

విజయనగరానికి ఉత్తర ప్రాంతమైన పర్లాకిమిడి ప్రాంతంలో డెబ్బై శాతానికి మించి తెలుగువారుండేవారు. పర్లాకిమిడి ప్రాంతాన్ని ఓఢ్ర రాష్ట్రంలో విలీనం చేసి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి కావాలని




*ఉదాత్త చరితుడు గిడుగు: రచయిత:గిడుగు రాజేశ్వరరావు; స్నేహలతా ప్రచురణలు, 306, బాలాజీ ఆర్కేడ్, తిలక్ నగర్, న్యూ నల్లకుంట, హైదరాబాద్-500044: మూల్యం:రూ.120: పేజీలు: 221; అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలోనూ లభ్యం.*

పర్లాకిమిడి రాజావారు ఆశలు పెంచుకోవడం, ఏవో కొన్ని ప్రయోజనాలనాశించి విజయనగర రాజులు కూడా ఆ ప్రతిపాదనను సమర్థించడం జరిగింది. యిరువురి మన్నలనూ అందుకొన్న గిడుగువారు ఈ విలీనం అన్యాయమని ఎలుగెత్తి ఘోషించారు. 'అవిపీన' పార్టీకి పూర్తి మద్దతునిచ్చి, అప్పటి గవర్నర్ జనరల్‌కి గిడుగువారు ఓ వినతిపత్రం సమర్పించడంతో యిరువురు రాజావార్లకి, గిడుగువారికీ మధ్య సయోధ్య చెడింది. ఈ కారణంగా రామ్మూర్తి పంతులుగారి పెద్దకొడుకు సీతాపతిరావుగారి ఉద్యోగం పోవడం, రాజావారి సంస్థల్లో ఉద్యోగాలు చేసే గిడుగువారి బంధు, స్నేహవర్గం వారికి యిక్కట్లు ప్రారంభం కావడం జరిగింది. యింత జరిగినా రామ్మూర్తిగారు తాము ఎంతో ప్రీతిపాత్రంగా వ్రాసుకొనే డైరీలో పర్లాకిమిడి రాజావార్ని గురించి దూషణ చెయ్యడం కాని,

తాపీ ధర్మారావు, శ్రీశ్రీ, కొంపెల్ల, వేదుల, చిలుకూరి నారాయణరావు, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి తదితరులతో గిడుగు (బరంపురం)



శివశంకరశాస్త్రి, చింతాదీక్షితులు, దేవులపల్లి, నోరి తదితరులతో గిడుగురామమూర్తి పంతులు (తెనాలి)



ఏకవచన ప్రయోగం చెయ్యడం కాని కనపడదని రాజేశ్వరరావుగారు చెప్తారు.

రామ్మూర్తి పంతులుగారు డైరీలలోని కొన్ని పేజీలను యింగ్లీషులోను, కొన్ని పేజీలను తెలుగులోను వ్రాసుకొన్నారు. అవి చదివిన వారికి రెండు భాషల మీదా ఆయనకున్న పట్టు అవగతమవుతుంది. కొన్ని డైరీ పుటలను (ముఖ్యంగా 1932 సంవత్సరం తాలూకు) యథాతథంగా ఆయన స్వదస్తూరీతో (స్కానింగ్ ద్వారా) ప్రచురించడమేకాకుండా, వాటిని అచ్చు లిపిలో కూడా ముద్రించడం వల్ల పఠకునికెంతో సౌలభ్యం కలిగింది.

రాజేశ్వరరావుగారు తమ తాతగారి జీవితంలోని అనేక కుటుంబపరమైన, సాంఘికపరమైన ఘట్టాలను ఉద్వేగభరితంగా, రసవత్తరంగా చెప్పడం మూలాన పుస్తకం నిండుతనాన్ని సంతరించుకొంది. సత్యదర్శన కోసం అనుక్షణం తపించే విద్యార్థిలా జీవించారు రామ్మూర్తిగారు. వారికెంతో యిష్టమైనదీ, అపురూపమైనదీ పుస్తకం కళ్ళబడితే - దాన్ని తన హస్తాలతో కాపీ చేసుకొనే అంతటి విద్యాతృష్ణ వారిది అని రాజేశ్వరరావుగారు సగౌరవంగానూ, సగర్వంగానూ చెప్పుకొంటారు.

1.4.1936లో బ్రిటీష్ రాజ్యపాలనలో పర్లాకిమిడి అప్పటి ఒరిస్సా రాష్ట్రంలో మద్రాసు ప్రెసిడెన్సీ నుంచి విడివడి విలీనమైనప్పుడు, రామ్మూర్తి పంతులుగారు పర్లాకిమిడితో తనకున్న 56 ఏళ్ళ అనుబంధాన్ని తెంచుకొని రాజమహేంద్రవరం చేరుకొన్నారు. అక్కడి సాహితీ మిత్రులతో శేషజీవితాన్ని గడుపుతూ, పోను పోనూ అస్వస్థతకు గురై 1940 జనవరి 22న ఓ చెన్నపట్నం ఆసుపత్రిలో ఆఖరి శ్వాస పీల్చారు. శిష్ట వ్యావహారానికి ఆయన పోసిన ఊపిరి యింకా ఆగిపోలేదు.

ఈ పుస్తకం రాజేశ్వరరావుగారి తాతగారి సంక్షిప్త జీవిత చరిత్ర మట్టుకే కాదు - అలనాటి సాంఘిక, రాజాశ్రయ, రాజకీయ పరిస్థితులకు అద్దం పట్టేదిగానూ, ఈనాటి సాహితీప్రియులందరికీ తెలుగు భాషోద్యమం గురించి తెలిపేదిగానూ ఉంది. అందుకనే రాజేశ్వరరావుగారు వ్రాసింది ఆయన తాతగారి జీవిత చరిత్ర కాదు. తెలుగు భాషామతల్లికి శిష్ట వ్యావహారిక రూపులుదిద్ది సామాన్య జనుల హృదయాల్లో కూడా తెలుగు అందాలను నింపిన ఓ ఉదాత్త చరితుని జీవిత చిత్రణం. రాజేశ్వరరావుగారు అభినందనీయులు.

- పి.వి.ఆర్.

కాల్పనిక సాహిత్యానికి కూడా అధ్యయనమనే పునాది అవసరమని తెలుగు పాఠకులకు తెలియజేసి, తెలుగు నవలకు కొత్త అందాలు దిద్దిన యండమూరి వీరేంద్రనాథ్ కలం నుంచి వాస్తవిక జీవితం గురించిన విశేషాలు జాలువారినప్పుడు ఆయన అధ్యయనపు లోతులు చెప్పకనే తెలుస్తాయి. తమ తమ జీవితాల్ని తామే మలుచుకోవాలి అన్న ప్రాతిపదిక మీద ఆయన రచించిన ఎన్నో పుస్తకాలలో (చిన్నవైనా గ్రంథాలనవచ్చునేమో) ఈ 'విజయ రహస్యాలు' ఒకటి. అన్నిటిలాగే మిన్నగా వ్రాయబడింది.

బ్రహ్మన్ (జ్ఞానం) గురించి కేనోపనిషత్తులో "నాకు తెలుసునని నేననుకోను. నాకు తెలియదని కూడా నాకు తెలియదు. మనలో ఎవరైనా కొంతమందికి తమకు తెలుసునని తెలుస్తుంది. మరికొంతమందికి తమకి తెలియదని తెలుస్తుంది" అన్న ఓ ప్రస్తావన ఉంది. హెన్రీ థోరా అనే వేదాంతి "మనకి తెలిసిందే మనుక తెలుసుననీ మనకి తెలియంది మనకు తెలియదనీ తెలుసుకోవడమే నిజమైన జ్ఞానం" (మనకి తెలిసినదాన్ని, తెలియనిదాన్ని గుర్తించడం) అంటాడు. ఈ రెండు ఆలోచనాధోరణులకు ఎంతో సాపత్యముంది. తన గ్రహింపుకు వచ్చిన విషయాలను నలుగురికీ చెప్పడం వల్లా, తన గ్రహింపుకు రాని విషయాలను నలుగురి వద్ద నుంచి తెలుసుకోవడం వల్లా జ్ఞాన విస్తరణ జరుగుతుంది. విజ్ఞాన సముపార్జన అనేది నిరంతర ప్రక్రియ. గురుశిష్య వ్యవస్థా పుస్తక పఠనమూ ఈ నిరంతర ప్రక్రియని వెన్నంటే ఉంటాయి. గురువుగా, తానే ఓ పుస్తకంగా తెలుగు పాఠకులను శిష్యబృందంగా మార్చగల సత్తా యండమూరివారు తమ 'విజయ రహస్యాల' ద్వారా మరోసారి నిరూపించుకున్నారనడంలో అతిశయోక్తి లేదు.

చదివి మార్కులు తెచ్చుకోవడం వేరు. సమయోచిత జ్ఞానంతో జీవితం మనగలగడం వేరు. ఈ రెండింటికీ మధ్యగల అంతరాల్ని గురించీ, చదివిన చదువును సార్థకం చేసుకోవడానికి విద్యార్థులు సంతరించుకొని పెంపొందించుకోవలసిన లక్షణాల గురించీ – ఓ క్రమంలో వివరించడం వల్ల పుస్తకాన్ని అలవోకగా చదువుతోనే మన గురువులు చెప్పనివి, మన పెద్దలకు తెలియనివే కాకుండా మనకి తెలిసీ నిర్లక్ష్యం చేసే అనేక అంశాల్ని గుర్తించకలుగుతాం.

జనితమైన, సహజమైన లేదా తన చుట్టూతా ఉన్న పరిస్థితుల వల్ల కలిగే భయాందోళనలని పక్కకు నెట్టి, ఆత్మవిశ్వాసంతో – వ్యావహారికమైన తెలివితేటలు, జ్ఞాపకశక్తి నిలువరింపు, చదువుతో బాటు అదనపు నిపుణతలు, అర్హతలు, ఏకాగ్రత సాధన, సామూహిక చర్చల్లో ప్రతిస్పందన, వాగ్ధాటి యిత్యాది లక్షణాలను అలవర్చుకోవలసిన అవసరం గురించి సోదాహరణంగా చెప్పడం జరిగింది. మనిషి విజయానికి ఆత్మస్థైర్యం లేదా మానసిక బలం అవసరమని అన్యాపదేశంగా చెబ్తూ, ఉచిత సందర్భాలలో విజ్ఞాన




**విజయరహస్యాలు** : టీచర్లు చెప్పనివి. పెద్దలకు తెలియనివి – రచయిత: యండమూరి వీరేంద్రనాథ్; పేజీలు :152; మూల్యం : 70/– రూ.; ప్రచురణ: నవ సాహితీ పబ్లిషర్స్, ఏలూరు రోడ్, విజయవాడ– 520 002.

పరంగా న్యూరాన్స్ గురించీ, మెదడు పనిచేసే తీరు గురించీ చక్కటి పరిభాషలో చెప్పడం జరిగింది. సమస్య పరిష్కారానికి కాని, ఏదైనా విషయంలో నిర్ణయం తీసుకోవడానికి కాని తర్కబద్ధమైన ఆలోచన సుగమమార్గం చూపుతుందని దృష్టాంతాల ద్వారా తెలియజేయడంతో చెప్పిన విధానం నిండుగా ఉంది.

విద్యార్థులతోపాటు తెలిసీ తెలియని పెద్దలూ, గురువులూ కూడా తప్పక చదవవలసిన పుస్తకం. యిటువంటి వ్యక్తిత్వ వికాస (తద్వారా వికాస సమాజ నిర్మాణానికి దోహదపడే) పుస్తకాల్ని తెలుగుభాషలో వ్రాసి సిద్ధహస్తుడనిపించుకొన్న యండమూరి అభినందనీయుడు.

**– పి.వి.ఆర్.**



ఉగాది కార్టూన్లు
భగవాన్..
మాయదారి సంత.. అప్పటికీ చెబుతూనే ఉన్నా.. మీకు అలవాటు లేదు చెట్టెక్కొద్దని...
బిచ్చమేస్తా.. మంచి ఉగాది పచ్చడి తింటావా...?
చోద్యం కాకపోతే ఉగాది పచ్చడి తయారీ కూడా టీవీలో చెప్పాలా...
ఉగాది... మళ్ళీ సంవత్సరం మళ్ళీ వస్తుంది ఈ ఉగాది..
మీరిలా బాదారంటే నాకిదే ఆఖరి ఉగాది..
పంచాంగ శ్రవణంలో ఈ ఏడాది ధరలు తగ్గుముఖం పడతాయని చెప్పారట..
నువ్ వచ్చే ఉగాదికి బాపు బొమ్మలా తయారవ్వు.. అప్పుడు చేయిస్తా వడ్డాణం....



# అమెరికామెడీ కబుర్లు

## వంగూరి చిట్టెన్ రాజు

అయ్యా, అమ్మా, అదండీ విషయం. గత సంవత్సరం జనవరిలో మొదలుపెట్టి, మొన్నటి జనవరి దాకా అష్టవంకరలూ తిరుగుతూ నేను చేసిన కూచిపూడి, భరతనాట్యం వగైరా డాన్సులతో నా ఒళ్ళు హూనం అయిపోయింది. "పోవోయ్, వెధవ బడాయి నువ్వూనూ, నువ్వు డాన్సు చేస్తే చూసే చవటలు ఎవరూ ఉండరు'' అంటారేమో. అది కరెక్టే, ఎందుకంటే ఈ డాన్సులన్నీ నేను ఎవరూ ప్రయివేటుగా, ఎవరికీ చెప్పకుండా, తెలియకుండా చేసినవే. వీటన్నిటికీ కలిసి మెలిసి నేను పెట్టుకున్న పేరు "సాహిత్యం డాన్సు". తెలుగు సాహిత్యాన్ని పోషించడానికి నా బోటిగాళ్ళూ పడే తిప్పలన్న మాట.

అసలు విషయం ఏమిటంటే గత సంవత్సరం నేను రెండు సాహిత్య మార్జాలాలకి గంట కట్టాల్సి వచ్చింది. అందులో మొదటి గంట అక్టోబర్‌లో హ్యూస్టన్‌లో అఖండ అఖిల అమెరికా ఖండ తెకోకారా డీలక్స్ సాహితీ సదస్సు. ఇన్ని విశేషణాలు పెట్టకుండా సింపుల్‌గా తెలుగు సాహితీ సదస్సు అని పేరు పెడితే నాకు తెలుగు బొత్తిగా రాదని అమెరికాలో అందరూ జాలిపడతారు కదా, అందుకని ఇలాటి పేరు పెట్టాను.

ఈ సదస్సు తాలూకు నా ఈ మెయిల్ ప్రకటన అందగానే ఒకాయన అర్జంటుగా పిలిచి, "ఈ తెకోకారా, ఏమిటన్నా? నాకేం సమజౌతలే" అని ఫోన్‌లో ఆశ్చర్యపోయాడు. అంటే హాహాకారాలు చేశాడు రెండు, మూడు ఇండియా భాషలలోనూ, తన న్యూయార్క్ భాషలోనూ.

మాది టెక్సస్ కదా, మా ఇంగ్లీషు వేరు.

"అదే సార్, తెలంగాణా, కోస్తా మరియు రాయలసీమ – అందరికీ కలిపి అని అర్థం" అని వివరించాను.

"మగర్ మధ్యలో దీర్ఘం కా అనే అక్షరం క్యుం?" అడిగాడు నా బ్రిలియన్సీకి ఇంకా ఆశ్చర్యపోతూ ఆ మిత్రుడు.

"అదా, మాది కాకినాడ కదా, అందుకూ" అన్నాను.

''అన్న పాగల్ హోగయా'' అని గొణుక్కుంటూ ఫోన్ పెట్టేశాడు ఆ కరీంనగర్ ఆసామీ.

మామూలుగా ఎవరూ పాటించని హిందూ ధర్మానికి నాలుగు పాదాలయితే, సాహిత్య ధర్మానికి నాలుగు సమస్యలు. ఈ తె.సా. సదస్సుల సమస్యలు అన్నీ స్వయంకృతాపరాధాలే. అనగా స్వయంగా తెచ్చిపెట్టుకున్న 'సరదా దురద'లు. ఎంత గోకినా పోవు.

ఉదాహరణకి అమెరికా సంగతే తీసుకుందాం. సాహిత్య సభ ఏ ఊళ్ళో జరిగినా క్వాంటిటీ – అనగా ఎంతమంది వస్తారూ, క్వాలిటీ అంటే ఎంతిస్తారూ అనే విషయం అంతా వారు సాహిత్యం డిపార్ట్‌మెంట్లో ఉన్న నాలుగు కులాలలో ఏ అమెరికా కులమో దాన్ని బట్టి ఉంటుంది.

ఇందులో మొదటి కులం పేరు "చందా కులం". ఇండియాలో కులాల్లాగే ఇందులో కూడా శాఖాభేదం ఉంది. ఉదాహరణకి "కాఫీ చందా" శాఖ వారు... అంటే అంటే హిందీలో "కాఫీ" అనే మాటకి వచ్చే తెలుగు అర్థంలో కాఫీ తాగడానికి సరిపడా ఇచ్చి, వాళ్ళ పేరు డొనేషన్ ఇచ్చిన వాళ్ళ లిస్ట్‌లో వాళ్ళకి నచ్చిన చోట, భారీగా పెద్ద అక్షరాలతో పడిందా లేదా, ఆర్గనైజరుగాడు స్టేజి మీద తమ సంపూర్ణ నామధేయమూ, గోత్రమూ, పుట్టిన ఊరూ, జాతకమూ అన్నీ సరిగ్గా చెప్పాడా లేదా అని వెయ్యి కళ్ళతోటీ, చెవుల తోటీ కనిపెట్టే శాఖ. పొరపాటున మర్చిపోయారో, ఇక ఆర్గనైజరు పని గోవిందా, గోవింద. ఈ డిపార్ట్‌మెంట్‌లో భవదీయుడి గూబ అనేకసార్లు వాచెను. ఇక ముందు కూడా వాచును. "కాఫీ చందా" వారి లెవెలు పాతిక డాలర్లు దాటదు గాక దాటదు.

ఇక రెండో శాఖ వారు "ఫొటో చందా"

(మిగతా భాగం పత్రికలో చదవండి)